ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

fb.com/vaartha Digital


Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

08-07-2025, మంగళవారం



ఇంద్రకీలాద్రిపై శాకంబరీ ఉత్సవాలు వైభవంగా ప్రారంభం

## నేడు వైయస్సార్ 76 జయంతి



**ఈరోజు (జూలై 8) వైయస్** రాజశేఖర రెడ్డి జయంతి. ఆయన పేరు వినగానే ప్రతి ఒక్కరికి గుర్తొచ్చే అంశాలు – ఆరోగ్యశ్రీ, 108 అత్యవసర వాహన సేవ, 104 ఆరోగ్య సేవలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, అన్నీ సామాన్యుడి జీవితానికి సంబంధించి. ఆయన ఆవిష్కరించిన పథకాలు ప్రజల జీవితాల్లో తీరని ముద్ర వేసాయి. ముఖ్యంగా ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ" పథకం దేశానికి ఆదర్శంగా నిలిచింది.వైయస్సార్ నేతృత్వంలో కాంగ్రెస్ విజయం వైయస్సార్ 2003లో చేసిన పాదయాత్ర ఆయన ప్రజల మనసును గెలుచుకున్న ఘట్టంగా నిలిచింది. దీని ఫలితంగా 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తన నిస్వార్థ సేవా ధోరణి, అమలు చేసిన సంక్షేమ పథకాల ద్వారా ప్రజల నమ్మకాన్ని తిరిగి పొందిన వైయస్సార్ 2009లో రెండోసారి ముఖ్యమంత్రిగా గెలిచారు. కానీ అదే ఏడాది సెప్టెంబర్ 2న హెలికాప్టర్ ప్రమాదంలో ఆయన మరణం ఆంధ్రప్రదేశ్ ప్రజలను విషాదంలో ముంచింది. రాజకీయ జీవితం – ఓటమికి తావులేని నేత వైయస్సార్ 31 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎన్నడూ ఓటమిని చూసి చూసి లేరు. ఆయన 6 సార్లు, 4 సార్లు విజయం సాధించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి సమస్యలపై నిబద్ధతతో పనిచేసిన నేతగా ఆయనకు ప్రజల గుండెల్లో ప్రత్యేక స్థానం ఉంది. ఆయన జయంతిని సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆయన >>2

## సీఎం రేవంత్ తో హీరో అజయ్ దేవగన్ భేటీ

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి** ఢిల్లీ పర్యటన రాష్ట్రాభివృద్ధికి కొత్త దిశను సూచిస్తున్నట్లుగా మారింది. కేంద్ర మంత్రులతో వరుస సమావేశాలు ముగించిన అనంతరం, ఆయన తన నివాసంలో పలువురు సినీ మరియు క్రీడారంగ ప్రముఖులతో ముఖాముఖి చర్చలు నిర్వహించారు. ఈ భేటీలు రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, వినూత్న ప్రాజెక్టుల ఆరంభానికి బలం చేకూర్చేలా సాగాయి. ముఖ్యంగా బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్, మాజీ క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్‌లతో చర్చలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.తెలంగాణలో ఇంటర్నేషనల్ ఫిల్మ్ సిటీ – అజయ్ దేవగన్ ప్రతిపాదన బాలీవుడ్ స్టార్ అజయ్ దేవగన్ సీఎం రేవంత్ రెడ్డితో సమావేశంలో, తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి ఫిల్మ్ సిటీ స్థాపనపై తన ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులో అత్యాధునిక ఆధారిత టెక్నాలజీ, స్మార్ట్ స్టూడియోలు ఉండేలా ప్రణాళిక రూపొందించనున్నారు. అలాగే ఒక సమగ్ర ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలను కూడా సమర్పించారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చితే, తెలంగాణ సినీ పరిశ్రమకు ఇది పెద్ద మైలురాయిగా మారనుంది. స్థానిక కళాకారులు, టెక్నీషియన్లకు గ్లోబల్ అవకాశాలు, హైదరాబాదును ఇంటర్నేషనల్ సినిమా హబ్‌గా మార్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి.హైదరాబాద్‌లో స్పోర్ట్స్ యూనివర్సిటీ భారత క్రికెట్ దిగ్గజం కపిల్ దేవ్ ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసి, హైదరాబాద్‌లో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపనపై చర్చించారు. క్రీడా రంగాన్ని ప్రోత్సహించడంలో, యువ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు ఈ




యూనివర్సిటీ కీలకంగా మారుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ యూనివర్సిటీ ద్వారా స్పోర్ట్స్ సైన్స్, ఫిట్‌నెస్, స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ వంటి అంశాల్లో ఉన్నత విద్య అందే అవకాశం ఉంది. కపిల్ దేవ్ భాగస్వామ్యం తెలంగాణలో ఒలింపిక్ స్థాయి ఆటగాళ్లను తీర్చిదిద్దేందుకు మార్గం సుగమం చేస్తుందని భావిస్తున్నారు.ఈ భేటీలతో తెలంగాణలో పెట్టుబడుల వాతావరణం మరింత బలోపేతం కానుంది. సినిమా, క్రీడా రంగాల్లో కొత్త అవకాశాలతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అధికార వర్గాలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నాయి.

## గ్రూప్1 పిటిషన్లపై వాదనలు పూర్తి- తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు



**హైదరాబాద్ :** రాష్ట్రంలో నిర్వహించిన గ్రూప్1పై అభ్యర్థులు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్లపై సోమవారంతో వాదనలు ముగిశాయి. వాదనలు విన్న హైకోర్టు.. తీర్పును రిజర్వు చేసింది. గత వారంలో గ్రూప్1 పిటిషన్లపై వాదనలు విన్న హైకోర్టు.. సోమవారానికి వాయిదా వేసిన విషయం తెలిసిందే. సోమవారం విచారణ ప్రారంభం కాగానే ఈ రోజే వాదనలు పూర్తి చేయాలని.. ఏమైనా వాదనలు మిగిలి ఉంటే రాతపూర్వకంగా సమర్పించాలని హైకోర్టు సూచించింది. అనంతరం ఇటు పిటిషనర్ల తరపు వాదనలు, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సీ) తరపున వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది. గ్రూప్1 మెయిన్స్ పరీక్ష మూల్యాంకనంలో అక్రమాలు జరిగా యంటూ దాఖలైన పిటిషన్లపై సోమవారం సుదీర్ఘ వాద ప్రతివాదనల అనంతరం ధర్మాసనం తీర్పును రిజర్వు చేసింది.పిటిషనర్ల తరపున న్యాయవాది వాదనలు వినిపిస్తూ మెయిన్స్ జవాబు పత్రాల రీవాల్యుయేషన్ చేయడం, పరీక్షను రద్దు చేసి తిరిగి నిర్వహించాలని కోర్టును కోరారు. టిజిపిఎస్సి తరపు న్యాయవాది ఎస్ నిరంజన్ రెడ్డి పిటిషనర్ల తరపు వాదనలను తోసిపుచ్చారు. గ్రూప్1 మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయని అభ్యర్థుల ఆరోపణలు మెయిన్స్ మూల్యాంకనంలో అక్రమాలు చోటు చేసుకున్నాయని పరీక్షా కేంద్రాల కేటాయింపులో అవకతవకలు జరిగాయని పలువురు గ్రూప్1 అభ్యర్థులు పిటీషన్లు దాఖలు చేశారు. ఏప్రిల్లో ఈ పిటీషన్లపై వాదనలు జరిగిన సందర్భంలో గ్రూప్1 నియామకాలపై హైకోర్టు స్టే విధించింది. ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ మాత్రం పూర్తి >>2

## దోస్త్ - 2025లో 1.43 లక్షల మంది ప్రవేశాలు

**ముగిసిన అడ్మిషన్ల ప్రక్రియ 64 కాలేజీల్లో ఒక్క అడ్మిషన్ కాలేదు - 9, 10 తేదీల్లో ఇంట్రాకాలేజ్ ఆప్షన్లు**




**హైదరాబాద్:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ 2025 అడ్మిషన్ల ప్రక్రియ శనివారంతో ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 957 ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో 4,36,947 సీట్లు అందుబాటులో ఉండగా వాటిలో 1,43,037 మంది చేరారు. 63 ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో ఒక్క ఆడ్మిషన్ కూడా కాలేదు. శాతవాహన యూనివర్సిటీలో ఒక ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో కూడా ఒక్క అడ్మిషన్ కూడా జరగలేదు. డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం మూడు విడతల్లో సీట్లను కేటాయించారు. రెండు, మూడో విడతల్లో సీటు పొందిన విద్యార్థులు ఆయా కాలేజీల్లో చేరడానికి ఇచ్చిన గడువు కాస్త శనివారం(జులై 5)తో ముగిసింది. ముగిసిన డిగ్రీ అడ్మిషన్ల ప్రక్రియ దీంతో 2025-26 సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల ప్రక్రియ ముగిసినట్టయింది. మొదటి విడతలో 65వేల మందికి సీట్ల కేటాయింపు చేపట్టగా వారిలో సుమారు 43 వేల మంది కాలేజీల్లో సెల్ఫ్ రిపోర్టింగ్ ఇచ్చారు. ఇక రెండో విడతలో 43వేల సీట్ల కేటాయింపు చేయగా.. మూడో విడతలో 85,680 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేశారు. సీట్లు పొందిన విద్యార్థులు జూన్ 30 వరకు సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉండగా దానిని కాస్త జులై 5 వరకు పొడిగించారు. అదికాస్త శనివారంతో ముగిసింది. దోస్త్ మూడో విడత సీట్ల కేటాయింపును జూన్ 28న విడుదల చేశారు.దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్లో భాగంగా 82,770 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మూడో విడతలో 96,015 మంది వెబ్ ఆప్షన్లు ఇచ్చారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారిలో 85,680 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. తక్కువ ఆప్షన్లు ఇచ్చిన కారణంగా 10,335 మందికి మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేయలేదు. రెండు, మూడో విడతలో సీటు పొందిన వారు రూ.500 రూ. 1000 ఫీజు చెల్లించి ఆయా కాలేజీల్లో చేరడానికి శనివారం (జులై 5) వరకు అవకాశం కల్పించగా గడువు కాస్త ముగిసింది.ఉస్మానియా వర్సిటీలో 1,95,397 సీట్లుఉండగా 67,157 >>2

## ఇంద్రకీలాద్రిపై శాకంబరీ ఉత్సవాలు వైభవంగా ప్రారంభం

**-ఆలయంలో మూడు రోజుల పాటు ఘనంగా జరిగే శాకంబరి ఉత్సవాలు**

**-ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ**

**-దాదాపు 50 టన్నుల కూరగాయలను వినియోగించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు.**



**బెజవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన** దుర్గా మల్లేశ్వరస్వామి వార్ల ఆలయంలో మూడు రోజుల పాటు ఘనంగా జరిగే శాకంబరి ఉత్సవాలు ఈరోజు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఆలయం ఆధ్యాత్మిక శోభతో విలసిల్లుతోంది.శాకంబరీదేవి అలంకరణ–భక్తుల సందర్శన మూలవిరాట్ దుర్గమ్మవారు శాకంబరీదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పండ్లు, ఫలాలు, ఆకుకూరలు, కూరగాయలతో అమ్మవారిని అత్యంత సుందరంగా అలంకరించారు. ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలను కూడా వివిధ రకాల కూరగాయల దండలతో అందంగా తీర్చిదిద్దారు. దీంతో ఇంద్రకీలాద్రి పర్వతం పూర్తిగా హరిత వర్ణంలో కనుల పండువగా శోభిల్లుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి శాకంబరీదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులు చెల్లించుకుంటున్నారు. భక్తుల రద్దీని బట్టి ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. ఈ ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఆలయ ఈవో శీనునాయక్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.కూరగాయల వినియోగం – దాతల సహకారం ఉత్సవాల్లో తొలి రోజైన ఈరోజు ఆలయ అలంకరణ కోసం, అలాగే కదంబం ప్రసాదం తయారీ కోసం దాదాపు 50 టన్నుల కూరగాయలను వినియోగించినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఈ కూరగాయలను గోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలలోని పలువురు దాతల నుంచి ఆలయ సిబ్బంది సేకరించారు. ఆషాడ సారె సమర్పణ బృందాలకు, అలాగే శాకంబరీదేవి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. భక్తుల సౌకర్యార్థం అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.దర్శన వేళలు – భద్రతా ఏర్పాట్లు ఈ శాకంబరి ఉత్సవాలు ఈ నెల 10వ తేదీతో ముగియనున్నాయి. ఉత్సవాల సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు కొన్ని మార్పులు చేశారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ ప్రత్యేక, అంతరాలయ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. భక్తులందరికీ సాధారణ దర్శనాలకు అనుమతి ఉంటుంది. ఉత్సవాల సందర్భంగా ఆలయం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. భక్తులు >>2

## ప్రాజెక్టులకు కొనసాగుతున్న వరద



**మహబూబ్ నగర్ :** ఉమ్మడి పాలమూరు ప్రాజెక్టులు జలకళను సంతరించుకుంటున్నాయి. కర్ణాటక సహా ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తోన్న భారీ వర్షాల వల్ల కృష్ణానది పరవళ్లు తొక్కుతున్నది. కర్ణాటకలో దీనిపై నిర్మించిన ప్రాజెక్టులన్నీ నిండిపోయాయి. ఆలమట్టి, నారాయణ్ పూర్ ప్రాజెక్టులు గరిష్ఠ నీటి మట్టానికి చేరుకున్నాయి. ఇటీవలే వాటి గేట్లను ఎత్తివేయడంతో భారీ వరద చేరుకుంటున్నది. ప్రాజెక్టుల గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల చేయడంతో జూరాల ప్రాజెక్టు నిండుకుండలా మారింది. ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయాలకు, కర్ణాటకలో కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టులకు జలకళ సంతరించుకుంటున్నది. ఆల్మట్టి, నారాయణపూర్ జలాశయానికి నిండుకుండలను తలపిస్తున్నాయి. ఆల్మట్టి గరిష్ట స్థాయి మట్టం 519.60మీటర్లు, 123.081 టీఎంసీలకుగానూ 517.30, 88.248 టీఎంసీలకు చేరుకున్నది. కాగా ప్రాజెక్టుకు 1,11,472 ఇన్ నమోదు కాగా 1,15,000 అవుట్ నమోదు అయింది.నారాయణపూర్ జలాశయ స్థితి – జలమట్టం స్వల్పంగా తగ్గుముఖం నారాయణపూర్ జలాశయం 492.25 మీటర్లు, 33.313 టీఎంసీలకుగానూ ప్రస్తుతం 490.77, 26.936, జూరాలకు 1,12,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో తో 12గేట్లు ఎత్తి దిగువకు నీటివిడుదల190టీఎంసీలకు చేరుకున్న శ్రీశైలండ్యాం నమోదైంది. >>2

## అదిరిపోయే ఐ.ఆర్.సి.టీ.సి వీక్లీ టూర్ ప్యాకేజెస్




**భారత ప్రభుత్వ సంస్థ** అయిన ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (ఐ.ఆర్.సి.టీ.సి) పర్యాటకులకు వినూత్నంగా వీక్లీటూర్ ప్యాకేజీలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా అత్యంత డిమాండ్ ఉన్న పుణ్యక్షేత్రాలు, చారిత్రక ప్రదేశాలను కలుపుతూ ముంబై కేంద్రంగా ఈ ప్యాకేజీలు అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రత్యేకత ఏంటంటే – టికెట్ నిర్ధారణపై ఎలాంటి సందేహం లేకుండా ప్రతి ప్రయాణీకుడికీ కన్‌ఫర్మ్ టికెట్ లభిస్తుంది. పైగా, వీక్లీ టూర్ కావడం వలన ప్రయాణికులకు తాము కోరుకున్న తేదీల్లోనే యాత్రను ప్రణాళిక చేసుకునే సౌలభ్యం లభిస్తుంది.అన్నీ వసతులు కలిగిన ప్రయాణం(ఐ.ఆర్.సి.టీ.సి) >>2

## విత్తన చట్టాన్ని రూపొందిస్తున్నాం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**వాజేడు (ఖమ్మం) :** నకిలీ విత్తనాలతో రైతులు మోసపోవద్దని, విత్తన చట్టాన్ని రూపొందించుటకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత,వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో 1521 ఎకరాల్లో మొక్కజొన్న వేసి పంట నష్టపోయిన 671 రైతులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత,వస్త్రాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, తెలంగాణా వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డి, తెలంగాణా విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్. అన్వేష్ రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటీడీఏ పి.ఓ. చిత్ర మిశ్రా లతో కలిసి 3 కోట్ల 80 లక్షల 97 వేల 264 రూపాయల విలువగల చెక్కులను పంపిణీ చేశారు.మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలోని వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో మొక్కజొన్న పంట వేసి నష్టపోయిన రైతులందరికీ ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైందని, రాష్ట్రంలోని రైతులకు లక్ష అయిదు కోట్ల రూపాయలు అందించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నామని అన్నారు. విత్తనాలతో పోకుండా విత్తన రైతులు మోస పోకుండా రాష్ట్రంలో చట్టాన్ని రూపొందిస్తున్నామని అన్నారు. ఆదివాసీల జీవన విధానంలో మార్పు రావడానికి మంత్రి సీతక్క ప్రజా జీవితాన్ని ప్రారంభించడం గొప్ప విషయమని, ప్రైవేటు కంపెనీల యజమానుల మెడలు వంచి రైతులకు నష్టపరిహారం అందించడం జిల్లా అధికారుల కృషి ఎన్నటికీ మరువలేమని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం పార్టీలకు అతీతంగా అభివృద్ధి ఫలాలను అమలు చేస్తున్నదని, గ్రామాలకు రోడ్డు సౌకర్యాలు కలిగినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.ములుగు జిల్లాలో పర్యాటక అభివృద్ధికి నూతన దిశ దేశంలో ఎక్కడ లేని విధంగా ములుగు జిల్లాలో పర్యటక ప్రాంతాలు ఉన్నాయని, రానున్న రోజులలో కర్రెగుట్టలను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దామని తెలిపారు. గతం లోని పాలకులు రైతులకు మాయమాటలు చెప్పి ఓట్లు దండుకున్నారని, తాము అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ రాజ్యం ద్వారా రైతులకు అన్ని సంక్షేమ వలాలను అందజేస్తున్నామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రతిపక్షాలు సహకరించకపోయిన అప్పులు తీర్చుతూనే నూతన పథకాలను. ప్రవేశపెడుతున్నామని, జిల్లాలో పామాయిల్ పంట సాగు చేయడమే కాకుండా హార్టికల్చర్, సెరికల్చర్ ద్వారా రైతులకు ఆదాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా విత్తనాలు, ఫర్టిలైజర్ కొనుగోలు చేసిన పక్షంలో బిల్లులు తప్పనిసరిగా పొందాలని, వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఐదు నెలల పోరాట ఫలితంగా నేడు రైతులు ప్రైవేట్ కంపెనీల ద్వారా నష్ట పరిహారం పొందుతున్నారని, చరిత్రలోనే నిలిచిపోతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ పలుసార్లు సమావేశాలు నిర్వహించడమే కాకుండా ప్రైవేట్ కంపెనీలను ఒప్పించడంలో విజయం సాధించ్చారని హర్షం వ్యక్తం చేశారు.తుమ్మల నాగేశ్వరరావు గారి పదవి ఏమిటి?తుమ్మల నాగేశ్వరరావు గారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. రైతుల సంక్షేమం, వ్యవసాయ విధానాల రూపకల్పన, విత్తనాల సరఫరా, సాగు నీటి సద్వినియోగం వంటి అంశాలు ఆయన పరిధిలోకి వస్తాయి.తెలంగాణ టెక్స్టైల్స్ శాఖ మంత్రి ఎవరు? తెలంగాణ రాష్ట్రానికి టెక్స్టైల్స్ (పట్టుదారలు వస్త్రాల) వ్యవహారం చూసే మంత్రిగా ప్రస్తుతం శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు బాధ్యతలు నిర్వహిస్తున్నారు .

## సీఏ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ ఫైనల్‌లో ర్యాంకుల వర్షం




**ఢిల్లీలో జాతీయస్థాయిలో** విడుదలైన సీఏ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు మరోసారి గొప్ప విజయాన్ని నమోదు చేశారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ప్రకటించిన ఫైనల్, ఇంటర్, ఫౌండేషన్ ఫలితాల్లో మాస్టర్ మైండ్స్‌కు చెందిన విద్యార్థులు టాప్ ర్యాంకులను కైవసం చేసుకుని సంచలనం రేపారు.ఈ సందర్భంగా గుంటూరులోని మాస్టర్ మైండ్స్ మైన్ క్యాంపస్‌లో విలేకరులతో మాట్లాడిన అడ్మిన్ అడ్వైజర్ మట్టుపల్లి మోహన్ శుభవార్తను ప్రకటించారు. సీఏ ఫైనల్‌లో కొండ్ల సాయిరామరెడ్డి 23వ ర్యాంకు, కురువ మోహన్ 26వ స్థానం, నిఖిల్ జైన్ 33వ ర్యాంకు, నాగిరెడ్డి 41వ స్థానం, పూజిత 43వ ర్యాంకు సాధించారని వివరించారు.ఇంటర్‌లోనూ ఉత్తమ ప్రతిభ సీఏ ఇంటర్ ఫలితాల్లో డి. నాగ సాయి లక్ష్మణ్ 15వ ర్యాంకు సాధించగా, జె. శరత్ చంద్ర 29వ స్థానంను అందుకున్నారు.వీరిద్దరూ ఎంతో కష్టపడి, నిశ్చయంతో ఉన్నత ర్యాంకుల వరకు ఎదిగారని మట్టుపల్లి మోహన్ గర్వంగా తెలిపారు. ఫౌండేషన్‌లో విజయ జెండా సీఏ ఫౌండేషన్ ఫలితాల్లో కూడా మాస్టర్ మైండ్స్ విద్యార్థుల ప్రతిభ రమణీయంగా వెలిసింది. గుంటూరు పూజిత 16వ ర్యాంకు, గుండాల సాయి పద్మ, పెనుగొండ సాయి రాఘవేంద్ర రెడ్డి ఇద్దరూ 17వ ర్యాంకులను కైవసం చేసుకున్నారు.విద్యార్థుల కృషికి ఘనపుర స్కారంఈ విజయం వెనుక విద్యార్థుల పట్టుదల, అధ్యాపకుల మార్గనిర్దేశనం ఉన్నాయని మట్టుపల్లి మోహన్ తెలిపారు. మాస్టర్ మైండ్స్ విద్యార్థుల సత్తాను మరోసారి దేశం మొత్తానికి చాటిచెప్పిన విజయంగా ఇది నిలిచిందన్నారు.

# చర్చకు రమ్మంటే రేవంత్ ఢిల్లీకి పారిపోయాడు - కేటీఆర్



తెలంగాణ రాజకీయాలు మరింత వేడెక్కుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో రైతుల సమస్యలపై చర్చకు రావాలని సవాల్ విసిరిన కేటీఆర్, తాను ప్రెస్ క్లబ్‌కు వచ్చానని, కానీ రేవంత్ ఢిల్లీకి పారిపోయాడని సెటైర్లు వేశారు. రచ్చ చేయడం తప్ప చర్చ చేయడం రాదని సీఎం రేవంత్ రెడ్డి నిరూపించుకున్నాడు" అంటూ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ శ్రేణులు రేవంత్ ఢిల్లీ పరార్ అంటూ నినాదాలు చేశారు. ముఖ్యమంత్రి స్థాయికి ఇది తగునా? చర్చకు మంత్రులను అయినా పంపుతారని తాను భావించానని కానీ వారు కూడా రాకపోవడం బాధాకరమని కేటీఆర్ అన్నారు. చర్చకు సాహసం లేకపోతే, ఇకపై సవాళ్లు చేయకండి" అని హెచ్చరించారు. యూరియా బస్తాల పేరుతో ఢిల్లీకి వెళ్లారని చెబుతున్న రేవంత్ నిజంగా ఏ బస్తాలు మోస్తున్నారో ప్రజలకు తెలుసునని విమర్శించారు. చంద్రబాబు నాయుడు కోసం తెలంగాణ నీళ్లను ఆంధ్రకు పంపుతున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. కేసీఆర్‌కు క్షమాపణ చెప్పే ధైర్యం రేవంత్‌కు ఉండాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పర్యాటక ప్యాకేజీలు గ్యారంటీలు ఏమయ్యాయి? కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలు, బాండ్ పేపర్లపై రాసి ఇచ్చిన హామీలు ఎక్కడ అని ప్రశ్నించిన కేటీఆర్, వాటిని పూర్తిగా అమలు చేయకపోతే ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. 2018లో కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న మాటను రేవంత్ తప్పిన విషయాన్ని గుర్తుచేస్తూ, ఇది ఆయన మోసపు రాజకీయాలకు ఉదాహరణ అన్నారు. మళ్లీ ఎప్పుడైనా చర్చకు పిలిస్తే తాను సిద్ధంగా ఉంటానని, ప్లేస్, టైం రేవంత్ డిసైడ్ చేయాలని సవాల్ విసిరారు. రేవంత్ స్థాయికి మేమే చాలాం.. కేసీఆర్ అవసరం లేదు" అంటూ తేల్చేశారు.

# మామిడి రైతులను ఆదుకోండి సిఎం కు సిపిఎం లేఖ



**విజయవాడ:** మామిడి రైతులను సంక్షోభం నుండి ఆదుకోడానికి నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాశారు. ఈ లేఖలో మామిడి రైతులకు కిలో రూ.12లు చొప్పున ధర ఇవ్వాలని అందులో రూ.4లు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందని, మిగతా మొత్తం కిలోకు రూ.8లు మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు అందించాలని ప్రభుత్వం నుండి మీరు ఇచ్చిన ఆదేశాలు ఏమాత్రం అమలు కాలేదు. మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు సిండికేట్గా ఏర్పడి కిలో రూ.4లకు మించి కొనడం లేదు. కనీస ధర ప్రకటించాలి మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు రైతులను నిలువునా ముంచుతున్నారు. కాబట్టి పరిశ్రమల గుత్తాధిపత్యం నుండి రైతుల్ని ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వ మార్కెటింగ్ ఏజెన్సీల ద్వారా ప్రత్యక్షంగా జోక్యం చేసుకొని కొనుగోలు చేయాలి. మీరిచ్చిన హామీలు అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. కర్ణాటక రాష్ట్రం కేంద్రం నుండి మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం క్రింద కిలో రూ.16లు చొప్పున 2లక్షల 50 వేల టన్నులు కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించారు. కేంద్రంలో మీకున్న పలుకుబడి ఉపయోగించి కిలో రూ.16లతో కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి కనీసం 500 కోట్లు నిధులు రాబట్టి కర్నాటకలో మాదిరి మామిడి రైతులను ఆదుకోవాలని కోరుచున్నాను. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మొత్తాన్ని పరిశ్రమల ఖాతాల్లో కాకుండా నేరుగా రైతులకు ప్రత్యక్షంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో మామిడి పంటకు ప్రధాన కేంద్రం ఉమ్మడి చిత్తూరు జిల్లా. సుమారు లక్ష ఎకరాల వరకు రైతులు తోతాపురి రకం సాగు చేస్తున్న విషయం మీకు తెలుసు. ప్రత్యేకించి తోతాపురి (బెంగళూరు) రకం మామిడి పండిస్తున్న రైతులు గత నాలుగు సంవత్సరాలుగా నష్టంలో ఉన్నారు. ఈ సంవత్సరం వాతావరణం అనుకూలించడం వల్ల మామిడి పంట దిగుబడి ఆశాజనకంగా ఉంది. మామిడి ఉత్పత్తి పెరగటంతో మామిడి కొనుగోలు ధర కిలో రూ. 23లకే పరిమితం చేసి మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు సిండికేట్గా ఏర్పడి మామిడి రైతులను దోపిడీ చేసేందుకు పూనుకున్నారన్నారు మామిడి రైతుల కోసం ప్రభుత్వం తీసుకోవాల్సిన ప్రధాన చర్యలు? తక్షణ మద్దతు ధర ప్రకటించడం, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం, రవాణా మరియు నిల్వ సదుపాయాల మెరుగుదల, ఎగుమతులకు ప్రోత్సాహం, పంట బీమా అమలు, రైతులకు నష్టపరిహారం

# అక్బరుద్దీన్ కు హైడ్రా మినహాయింపు ఇచ్చిందా? బండి సంజయ్ కుమార్



**మేడిపల్లి/ భీమారం (జగిత్యాల జిల్లా) :** అక్రమ నిర్మా ణాల పేరుతో పేదల ఇండ్లను కూల్చివేస్తున్న హైడ్రా అధికారులు చెరువులు, కుంటల్లో భవంతులు నిర్మించి కాలేజీలు, వ్యాపారాలు చేసుకుంటున్న అక్బరుద్దీన్ ఒవైసీ కుటుంబానికి మినహాయింపు ఇచ్చారా అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. మేడిపల్లి, భీమారం మండలాల్లో పర్యటించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కేంద్ర ప్రభుత్వ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. వెంకట్రావుపల్లెలో పీఎంశ్రీ పథకం కింద ఎంపికైన వేంకట్రావుపల్లె స్కూల్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్బరుద్దీన్ కాలేజీలో 10 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నందున అక్రమ నిర్మాణాలైనా వాటిని కూల్చలేమని చెబుతున్న హైడ్రా అధికారులు.. ఏ జీవనాధారం, గూడు లేక మూసీ పరివాహక ప్రాంతాల్లో కట్టుకున్న గుడిసెల్లో, చిన్న చిన్న ఇండ్లను ఎందుకు కూల్చివేశారని నిలదీశారు. పేదల గుడిసెలు కూలుస్తూ, అధికారులకు అప్పగించని అక్రమ భవనాలకు రక్షణ ఎందుకు?" బండి సంజయ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు అక్బరుద్దీన్ కుటుంబానికే విలువ ఉంటుందా? పేదల ప్రాణాలకు, జీవితాలకు విలువ లేదా? వాళ్లు మనుషులు కాదా? ఎంఐఎం నాయ కులు పోలీసులను కొడితే చర్యలు తీసుకోరని, కరెంట్ బిల్లులు కట్టకుంటే వత్తాసు వలుకుతారా? ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కబ్జా చేస్తే వత్తాసు పలుకుతారా? ఆఖరికి తీవ్రవాదులతో సంబంధాలున్న వాళ్లకు ఉద్యోగాలిచ్చి పోషిస్తుంటే పట్టించుకోరా? ఇదేం పద్ధతి.."అంటూ మండి పడ్డారు. మీడియాపై దాడులు చేస్తుంటే ముఖ్యమంత్రి, ప్రభుత్వం ఏం చేస్తోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డిగారు.. మీకు పౌరుషం లేదా? మిమ్ముల్ని ఆకారణంగా జైల్లో వేసి బెయిల్ రాకుండా చేశారు కదా? అవన్నీ మర్చిపోయి వాళ్లతో కుమ్మక్కైపోయారా? కాళేశ్వరం, ఈఫార్ములాసహా అనేక స్కాంలు చేసిన కేసీఆర్ కుటుంబాన్ని మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి బండి సంజయ్ ఎందుకు అరెస్ట్ చేసి బొక్కలో వేయడం లేదని నిలదీశారు. ప్రజాస్వామ్యాన్ని, మీడియా స్వేచ్ఛను కాపాడే విషయంలో బీజేపీ ముందుంటుందని చెప్పారు. అక్బరుద్దీన్ కాలేజీకి మినహాయింపు ఇచ్చి, మూసీ పరివాహకంలో పేదవారి గుడిసెలను ఎందుకు కూల్చారు? అక్బరుద్దీన్ కాలేజీలో 10 వేల మంది విద్యార్థులు ఉన్నారంటూ అక్రమ నిర్మాణాలు కూల్చలేమని హైడ్రా అధికారులు అంటున్నారు. అయితే మూసీ పరివాహకంలో పేదవారి గుడిసెల్ని ఎందుకు కూల్చేశారో చెప్పాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

# నేడు వైయస్సార్ 76 జయంతి

>>2 సేవలు స్మరించుకుంటూ, అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వైయస్సార్ చరిత్రలో ఒక వెలుగు బంగారంలా నిలిచిన నాయకుడు.

# దోస్త్ - 2025లో 1.43 లక్షల మంది ప్రవేశాలు

>>2 మంది చేరారు. కాకతీయ యూనివర్సిటీలో 1,07,080 సీట్లు ఉండగా 33,289 మంది చేరారు. శాతవాహన యూనివర్సిటీలో 38,220 సీట్లు ఉండగా..14,022 మంది చేరారు. పాలమూరు యూనివర్సిటీలో 34,220 సీట్లు ఉంటే వాటిలో 10,638 మంది చేరారు. తెలంగాణ యూనివర్సిటీ 33,110 సీట్లు అందుబాటులో ఉంటే 9959 మంది చేరారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో 26,660 సీట్లు ఉండగా వాటిలో 6589 మంది చేరారు. వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ లో 1850 సీట్లు ఉండగా అందులో 1255 మంది చేరారు .

# గ్రూప్1 పిటిషన్లపై వాదనలు పూర్తి- తీర్పు రిజర్వు చేసిన హైకోర్టు

>>2 చేయొచ్చని హైకోర్టు టిజిపిఎస్సిని ఆదేశించింది. గ్రూప్1 అక్రమాలపై సిట్టింగ్ జడ్జి, కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించాలని పిటీషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టును కోరారు. విచారణ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపిక కాని అభ్యర్థులు అపోహలతో పిటీషన్లు దాఖలు పారదర్శకంగా మూల్యాంకనం చేశారని, జరిగిందని టిజిపిఎస్సి తరఫు సీనియర్ న్యాయవాది నిరంజన్ రెడ్డి కోర్టుకు తెలిపారు. సోమవారం జరిగిన వాదనల సందర్భంగా.. వాదనలు మిగిలి ఉంటే రాతపూర్వకంగా సమర్పించాలని న్యాయమూర్తి సూచించారు. గ్రూప్1 నియా మకాలపై ఉన్న స్టేను తొలగించాలని ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు దాఖలు చేసిన ఇంప్లీడ్ పిటీషన్ పైనా వాదనలు ముగిశాయి. సంవత్సరాల తరబడి కష్టపడి ఉద్యోగం సాధించినా కోర్టు కేసుల వల్ల సకాలంలో నియామకాలు జరగడంలేదని ఇంప్లీడ్ పిటీషనర్ల న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. తక్కువ మార్కులు వచ్చిన అభ్యర్థులు వేసిన పిటీషన్ల వల్ల ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు నియామక పత్రాలు ఇవ్వకపోవడం వల్ల నష్టం జరుగుతోందని వాదించారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో హైకోర్టు తీర్పును రిజర్వు చేసింది.

# ఇంద్రకీలాద్రిపై శాకంబరీ ఉత్సవాలు వైభవంగా ప్రారంభం

>>2 ఎలాంటి ఇబ్బందులు లేకుండా అమ్మవారిని దర్శించుకోవడానికి వీలుగా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఎక్కడ ఉన్నది? శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నగరంలో, కృష్ణా నదికి సమీపంగా ఉన్న ఇంద్రకీలాద్రి పర్వతంపై విరాజిల్లుతోంది. ఇది రాష్ట్రంలో ప్రముఖ శక్తిపీఠాలలో ఒకటిగా భక్తుల విశ్వాసాన్ని చూరగొంటోంది. ఈ ఆలయంలో శాకంబరీ ఉత్సవాలు ఏ సమయంలో నిర్వహిస్తారు? శాకంబరీ ఉత్సవాలు ప్రతి ఏడాది ఆషాఢ మాసంలో మూడు రోజులపాటు వైభవంగా నిర్వహించబడతాయి. ఈ సందర్భంగా దుర్గమ్మను శాకంబరీ దేవి రూపంలో ఫలాలు, కూరగాయలు, ఆకుకూరలతో విశేషంగా అలంకరిస్తారు. ఇది ప్రకృతి దేవతకు కృతజ్ఞతగా నిర్వహించే ప్రత్యేక ఉత్సవం.

# ప్రాజెక్టులకు కొనసాగుతున్న వరద

>>2 ఇన్ 1,15,000 నమోదు కావడంతో 30గేట్ల ద్వారా 112,577 క్యూసెక్కుల వరదను దిగువకు విడుదల చేశారు. ప్రియదర్శిని జూరాల డ్యాము వరద పెరుగుతున్నది. ఎగువ ప్రాంతం కర్ణాటక నుంచి వరద పోటెత్తడంతో నిండుకుండను తలపిస్తున్నది. దీంతో 12గేట్ల ద్వారా దిగువన శ్రీశైలం జలాశయానికి నీటి విడుదల కొనసాగుతున్నది. సోమవారం జూరాలకు 1,12,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో నమోదైంది. జూరాల కెపాసిటీ 9.657 టీఎంసీలు కాగా ప్రస్తుతం జూరాలలో 7.316 టీఎంసీల నీటి నిల్వ ఉన్నది. పవర్ హౌస్ కు 29,159 క్యూసెక్కులు, స్పిల్ వే ద్వారా 79,200 క్యూసెక్కుల నీటి విడుదల కొనసాగుతున్నది. అదేవిధంగా బీమా లిఫ్టు 1కు 1,300 క్యూసెక్కులు, కోయిల్ సాగర్ లిఫ్ట్ కు 315 క్యూసెక్కులు, ఆర్డీఎస్ కెనాల్ కు 150 క్యూసెక్కులు, ఎడవ కాలువకు 550, క్యూసెక్కులు, కుడి కాలువకు 285 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. జూరాల నుంచి 1,10,852 క్యూసెక్కుల అవుట్ ఫ్లో నమోదయింది. 880అడుగులకు శ్రీశైలం డ్యాం శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు చేరుకుంటున్నది. సోమవారం అందిన సమాచారం మేరకు శ్రీశైలానికి ఇన్ ఫ్లో 1,80,000 క్యూసెక్కులుగా నమోదైంది. అవుట్ ఫ్లో 56 వేలా క్యూసెక్కులుగా ఉన్నది. ఇదే విధంగా డ్యాంకు వరద చేరితే రెండు మూడు రోజుల్లో గేట్లను ఎత్తివేసే అవకాశం ఉన్నది. శ్రీశైలం రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం నీటిమట్టం 880 అడుగులకు చేరుకుంది. 216 టీఎంసీలకు పైగా నీటిని నిల్వ చేసే సామర్థం ఉంది జలాశయానికి. ప్రస్తుతం ఈ స్థాయికి చేరుకోలేదు. ప్రస్తుతం 190టీఎంసీలా మేర నీళ్లు నిల్వ ఉన్నాయి. పలమూరు ప్రాజెక్టు ఉద్దేశ్యం ఏమిటి? ఇది మహబూబ్‌నగర్ (పలమూరు) జిల్లాతో పాటు రంగారెడ్డి, నల్గొండ తదితర జిల్లాలకు సాగునీరు మరియు తాగునీరు అందించేందుకు రూపొందించిన భారీ ఎత్తిపోతల పథకం. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ స్థితి? పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ పనులు ప్రస్తుతం నెమ్మదిగా సాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మొదటి దశలో కొంత భాగం ప్రారంభించబడినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత పనుల్లో జాప్యం చోటు చేసుకుంది. ప్రాజెక్టు పూర్తికి 2027 డిసెంబర్ నాటికి గడువు విధించారు, అయితే జాతీయ హోదా, నీటి కేటాయింపులపై ఇంకా అడ్డంకులు ఉన్నాయి.

# అదిరిపోయే ఐ.ఆర్.సి.టీ.సి వీక్లీ టూర్ ప్యాకేజెస్

>>2 వెస్ట్ జోన్ (ముంబై) ఈ టూర్ ప్యాకేజీలను నిర్వహిస్తోంది. ముంబై నుంచి ప్రారంభమయ్యే ఈ ప్యాకేజీలలో వైష్ణోదేవి, తిరుపతి, సిమ్లా, ద్వారక, షిర్డీ, ఇండోర్, ఉజ్జయినీ, సోమనాథ్, హైదరాబాద్, కొల్హాపూర్, ఖజురాహో, ఓంకారేశ్వర్ వంటి పలు ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక ప్రాంతాలు ఉన్నాయి. టూర్‌లో భాగంగా టికెట్లతో పాటు హోటల్ వసతి, భోజనం, తిది సదుపాయాలు, ప్రయాణ బీమా తదితర సౌకర్యాలు కూడా లభిస్తాయి. ఒక్కొక్కరికి ప్రారంభ ధర రూ.8,599గా నిర్ణయించారు. ఆన్‌లైన్‌లో లేదా ముంబై కార్యాలయంలో 5 రోజుల ముందే బుకింగ్ చేసుకోవచ్చు. పర్యాటక ప్రియులకు ఆధ్యాత్మిక, చారిత్రక అనుభూతి ఈ వీక్లీ ప్యాకేజీలలో ఆధ్యాత్మిక ప్రదేశాలైన వైష్ణోదేవి, తిరుపతి, మహాకాళేశ్వర్, షిర్డీ, సోమనాథ్, ద్వారకాధీష్, ఓంకారేశ్వర్, మహాలక్ష్మి ఆలయం వంటి పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. చారిత్రక ప్రదేశాల్లో కుఫ్రి, మాల్ రోడ్ (సిమ్లా), అజంతాఎల్లోరా గుహలు, ఖజురహో దేవాలయాలు, రాజ్‌వాడ ప్యాలెస్, జై విలాస్ ప్యాలెస్ వంటి ప్రాంతాలు టూర్‌లో భాగమవుతాయి. ఒకేసారి ఆధ్యాత్మికత, చారిత్రక దృష్టికోణంలో ప్రయాణాన్ని అనుభవించాలనుకునే వారికి ఈ ప్యాకేజీలు శ్రేష్టమైన ఎంపికగా నిలుస్తాయి. (ఐ.ఆర్.సి.టీ.సి)ఈ ప్రయత్నం ద్వారా మళ్లీ రైలు పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు కీలక అడుగు వేసింది.


# కొత్త టిమ్స్ హాస్పిటళ్లలో ఆధునిక సాంకేతిక పరికరాలు కొనాలి - మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న టిమ్స్ హాస్పిటల్స్ తోపాటు వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అత్యాధునిక టెక్నాలజీ ఉన్న మెడికల్, దయాగ్నస్టిక్స్ ఎక్విప్మెంట్ను కొనుగోలు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులను మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశించారు. డాక్టర్లు, సిబ్బంది, పేషంట్ల అవసరాలకు అనుగుణంగా ఫర్నీ చరు కొనుగోలు చేయాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ఎక్విప్మెంట్ కొనుగోలు చేయాలని మంత్రి సూచించారు. టిజిఎంఎస్ ఐడిసిపై మంత్రి దామోదర రాజనర్సింహ సమీక్ష నిర్వహించారు. తగిన ఫర్నీచర్, ఎక్విప్మెంట్ సరిపడా ఉండాలి ఈ మంత్రి మాట్లాడుతూ.. కార్పొరేట్ సందర్భంగా హాస్పిటల్స్ వినియోగిస్తున్న ఎక్విప్మెంట్ ఏమిటో డాక్టర్లను అడిగి తెలుసు కోవాలన్నారు. డాక్టర్లు, సిబ్బంది, పేషెంట్ల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఫర్నీచర్ కొనుగోలు చేయాలన్నారు. కొత్త హాస్పిటళ్లకు పేషెంట్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని, ఆ అంచనాలకు తగ్గట్టుగా ఫర్నీచర్, ఎక్విప్మెంట్ సరిపడా ఉండాలన్నారు. కొనే ప్రతి వస్తువుకూ వారంటీ ఉండాలని, మెయింటనెన్స్ విషయంలో సప్లయర్లను వాధ్యులుగా చేయాలన్నారు. ఒక్క వస్తువు కూడా రిపేర్, నిరుపయోగంగా ఉండే ఉండకూడదన్నారు. ప్రభుత్వ దవాఖానలో మెడిసిన్ సరఫరాపై వివిధ విభాగాల హెచ్వోడీ లను మంత్రి వివరాలు అడిగారు. అవసరమైన అన్ని మెడిసిన్స్ అందుబాటులో ఉన్నాయా? లేవా అని డీఎంఈ, వైద్యవిధాన పరిషత్ కమిషనర్, డైరక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్తు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల కాలం కావడంతో పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుందని, అందుకు అనుగుణంగా మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని మంత్రి ఆదేశించారు. సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో కనీసం 3 నెలలకు సరిపడా మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని టిజిఎం ఎస్ఐడిసి అధికారులకు మంత్రి సూచించారు. ప్రతి పీహెచ్సీలోనూ టెస్టులు ప్రతి పీహెచ్సీలోనూ టెస్టులు అవసరమైన పేషెంట్ల నుంచి సాంపిల్స్ సేకరించాలని, 24 గంటల లోపల రిపోర్టులు అందజేయాలని మంత్రి ఆదేశించారు. గతేడాది కొత్తగా ప్రతి జిల్లాలోనూ మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు చేశామని, ఆయా స్టోర్లకు పర్మినెంట్ బిల్డింగ్స్ నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. అన్ని జిల్లాల్లో బిల్డింగుల నిర్మాణాన్ని ప్రారంభించి, త్వరగా పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మెడికల్ కాలేజీలు అన్నింటిలోనూ సీటీ స్కాన్ మిషన్లను అందుబాటులోకి తీసుకొచ్చామని, అలాగే అవసరమైన చోట ఎంఆరఐ యంత్రాల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించామని మంత్రి తెలిపారు. వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు వెల్నెస్ సెంటర్లలో ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్ కుమార్ తోపాటు ఇతర ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీలు చేశారు. వెల్నెస్ సెంటర్లపై వస్తున్న వార్తల విషయంలో అధికారులపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో తెలుసు కోవాలని అధికారులను ఆదేశించారు .దామోదర రాజనరసింహ ఎవరు? కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజకీయ నాయకుడైన రాజనర్సింహ ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పనిచేశాడు. ఆయన 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆందోల్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచి, 2023 డిసెంబరు 07న రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రమాణస్వీకారం చేశాడు.

# నెలాఖరుకు ఘోష్ నివేది! ఇక మాజీ ఇఎన్ సి అనిల్ కుమార్ విచారణ

**హైదరాబాద్ :** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్, అనుబంధ ప్రాజెక్టులపై విచారణ తుది అంకానికి చేరిన సమయంలో జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ మాజీ ఇఎన్సి అనిల్ కుమార్ విచారణకు పిలిచినట్లు తెలిసింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ గతేడాది పార్లమెంట్ ఎన్నికలు జరిగిన తరువాత విచారణ వేగం పెంచారు. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ



అంశాలపై ఇప్పటికే సమగ్ర విచారణ చేపట్టారు. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన ఇంజినీర్లు, ఉన్నతాధికారుల నుంచి అఫిడవిట్లు తీసుకుని వాటి ఆధారంగా వారిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. అదేవిధంగా మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్రావు, అంశాలపై మాజీ నీటి పారుదల శాఖ మంత్రి హరీశ్ రావు మాజీ ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్లను కూడా కమిషన్ విచారించింది. ఈ క్రమంలోనే మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ నీటి పారుదల శాఖ మాజీ ఇంజినీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్ తాజాగా కాళేశ్వరం కమిషన్ నోటీసులు జారీ చేసింది. మేడిగడ్డ బ్యారేజీ లో గ్రౌండింగ్ విషయాన్ని ఎంక్వైరీలో భాగంగా దాచిపెట్టిన విషయాన్ని కమిషన్ గుర్తించింది. అదేవిధంగా ఉన్నత హోదాలో ఉండి అబద్ధపు స్టేట్మెంట్ ఇచ్చినందుకు ఆయనపై చైర్మన్ పినాకిని చంద్రఘోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు నీటిపారుదలశాఖలో చర్చించుకొంటున్నారు. దీంతో ఆయనకు నోటీసులు ఇచ్చి ఈనెల 9న తిరిగి విచారణకు రావాలని కమిషన్ ఆదేశించింది. కాళేశ్వరం నివేదిక తుది దశలో ఈ నెల 27న ప్రభుత్వానికి సమర్పణ అదేవిధంగా కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్, అనుబంధ ప్రాజెక్టులకు సంబంధించి గత ప్రభుత్వ కేబినెట్ మినిట్స్ తనకు అందినట్లుగా కమిషన్ కార్యాలయం తెలిపింది. ఈనెల 27న కాళేశ్వరం కమిషన్ తుది నివేదకను ప్రభుత్వానికి అందజేయనుంది. మధ్యాహ్నం కాళేశ్వరం కమిషన్ చైర్మన్ జస్టిస్ పీ చంద్రఘోష్ బీఆర్కే భవన్కు చేరుకున్నారు. కాళేశ్వరం ఆనకట్టల అంశాలపై అధ్యయనం చేయనున్నారు. అదేవిధంగా పలు ప్రాజెక్టులకు కేబినెట్ ఆమోదం సంబంధిత విషయాలను క్షుణ్ణంగా పరిశీలంచనున్నారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిటీ నివేదిక దాదాపు సిద్ధమైంది. ఈ నెలాఖరులోగా ప్రభు త్వానికి అందించే అవకాశముంది. విచారణలో భాగంగా ఇప్పటి వరకు మొత్తం 115 మందిని కమిషన్ ప్రశ్నించి, వాంగ్మూలాలను నమోదు చేసింది. అంతేకాకుండా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టులపై ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అందించిన వివరాలను కూడా క్రోడీకరించి పూర్తి నివేదికను సిద్ధం చేసి, ఈ నెలాఖరు కల్లా ప్రభుత్వానికి అందించనుంది. అనిల్ కుమార్ పై విచారణ ఎందుకు జరుగుతుంది? మేడిగడ్డ బ్యారేజీ లోపాలు, గ్రౌండింగ్ సమాచారం దాచిన అంశం, అలాగే అధికార హోదాలో అబద్ధపు స్టేట్మెంట్ ఇచ్చిన కారణంగా మాజీ ఇంజనీర్ ఇన్ చీఫ్ అనిల్ కుమార్‌పై విచారణ జరుగుతోంది. జస్టిస్ పీ. చంద్రఘోష్ కమిషన్ ఈ విషయాలపై తీవ్రంగా స్పందించి నోటీసులు జారీ చేసింది. ఘోష్ నివేదిక అంటే ఏంటి ? ఘోష్ నివేదిక అంటే కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన విచారణ కమిషన్ తుది నివేదిక. ఈ నివేదికలో ప్రాజెక్టు లోపాలు, బాధ్యులు, నష్టాలపై వివరాలు ఉండే అవకాశం ఉంది.

# పట్టా ఉన్న భూమి సొంతం కావడం లేదని కలెక్టరేట్ లో రైతు ఆత్మహత్యాయత్నం

**భువనగిరి:** యేళ్ల తరబండ నుంచి తన భూ సమస్యలను పరిష్కరించడం లేదంటూ ఓ రైతు ఏకంగా ప్రజావాణి కార్యక్రమంలో తన గోడును వెల్లబోసుకుంటూ ఏకంగా ఒంటిపై పెట్రోల్ పోసుకున్న సంఘటన యాదాద్రి భువనగిరి జిల్లాలో కల కల సృష్టించింది. వివరాల్లోకి వెళితే యాప్రాల్ గ్రామానికి చెందిన రైతు తడకలపల్లి ఆజిరెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని బొమ్మలరామారం మండలం నాగినేనిపల్లి గ్రామంలో సర్వేనెంబర్ 345లో మూడు గుంటలు, సర్వేనెంబర్ 346లో ఎకరం 32 గుంటల భూమిని చీమల లింగం అనే వ్యక్తి నుంచి ఖరీదు చేసుకొని మే 9,2005న డాక్యుమెంట్ నెంబర్ 2226/2005 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని బొమ్మలరామ్నార తాసిల్దార్ కార్యాలయంలో అమెండ్మెంట్ నెంబర్ 47/200708 ద్వారా పట్టా మార్పిడి చేసుకున్నారు .అందుకు సంబంధించిన పట్టాదారు పాస్ పుస్తకాలను సైతం పొందారు. తాను 2011వరకు పహాని రికార్డుల్లో సైతం నా పేర రెవెన్యూ అధికారులు నా యొక్క భూముల వివరాలను పొందుపరిచారు. అప్పటినుంచి ఆన్ లైన్ రికార్డుల్లో నా పేరు రావడం లేదంటూ ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారని, ఇదే విషయంపై జిల్లా అధికారుల ఫిర్యాదు చేసుసుకున్న నా సమస్య పరిష్కారం నోచుకోవడం లేదంటూ తన వెంట తెచ్చుకున్న పెట్రోల్ బాటిల్ మూత తీసి సోమవారం కలెక్టరేట్ మందిరములో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారుల సమక్షంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని గోడు వెళ్లబోసుకునే ప్రయత్నం చేస్తుండడంతో అప్రమత్తమైన పోలీసులు పెట్రోల్ బాటిల్ లాక్కోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సమస్య జటిలంగా ఎందుకు మారిందో పూర్తి నివేదిక రూపకంగా తక్షణమే సమాచారం అందించాలని జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు బొమ్మలరామ్నార తాసిల్దార్ ను ఆదేశించారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో రైతు ఆగి రెడ్డి ప్రజావాణి కార్యక్రమం నుంచి తిరిగి వెళ్లిపోయారు. తడకలపల్లి ఆజిరెడ్డి ఎందుకు పెట్రోల్ పోసుకున్నాడు? తన భూమి రికార్డులు ఆన్‌లైన్‌లో కనిపించకపోవడంతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి విసిగిపోయిన ఆజిరెడ్డి, సమస్య పరిష్కారమవడం లేదంటూ నిరసనగా పెట్రోల్ పోసుకున్నాడు. కలెక్టర్ ఈ సంఘటనపై ఏమి చేశారు? సమస్యపై తక్షణ నివేదిక ఇవ్వాలని తహసీల్దార్‌ను ఆదేశించిన కలెక్టర్ హనుమంతరావు, సమస్యను పరిష్కరించనున్నట్లు ఆజిరెడ్డికి హామీ ఇచ్చారు.



# పెరూలో పెనికో లో బయటపడిన వేల సంవత్సరాల నాటి ప్రాచీన నగరం



**అమెరికా** ఖండంలోనే అత్యంత పురాతన నాగరికతగా గుర్తింపు పొందిన కారల్ ప్రాంతానికి సమీపంగా మరో అద్భుత నగరం వెలుగు చూసింది. పెరూలో తాజాగా కనుగొన్న పెనికో అనే పురాతన నగరం ఇప్పుడు ప్రపంచ పురావస్తు శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇది కారల్ నాగరికతను మరింత లోతుగా అర్థం చేసుకునే అవకాశాన్ని కల్పిస్తోంది. ఈ పురాతన నగరం కనిపెట్టేందుకు శాస్త్రవేత్తలు ఎనిమిదేళ్లు నిరంతరం పరిశోధనలు చేశారు. డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించి శోధకులు నగరం మొత్తం గాలిలోంచి పర్యవేక్షించారు. ఫుటేజ్ ఆధారంగా వారు అక్కడ వృత్తాకార నిర్మాణం, మట్టి మరియు రాళ్లతో నిర్మించిన భవనాల అవశేషాలను గుర్తించారు. ఈ నగరంలో ఇప్పటివరకు 18 పురాతన నిర్మాణాలు బయటపడినట్టు శాస్త్రవేత్తలు తెలిపారు. వీటిలో ప్రార్థనా మందిరాలు, నివాస గృహాలు, ఇతర సామాజిక అవసరాలకు అనుగుణమైన కట్టడాలున్నాయని వెల్లడించారు. పెనికో నగరం ఒకప్పుడు పసిఫిక్ తీరప్రాంతం, అండీస్ పర్వతా లు, అమెజాన్ నదీ ప్రాంతాల మధ్య వాణిజ్య కేంద్రంగా ఉండి ఉండవచ్చని అంచనా వేసున్నారు. పురాతన వస్తువులతో కళాత్మక గాథలు పెనికోలో జరిపిన తవ్వకాలలో ఉత్సవ వస్తువులు, మట్టితో చేసిన జంతువుల బొమ్మలు, పూసలు, గవ్వలతో చేసిన ఆభరణాలు బయటపడ్డాయి. వీటన్నీ అక్కడి ప్రజల జీవనశైలి, సామాజిక సంప్రదాయాల్ని వెల్లడిస్తున్నాయంటున్నారు శాస్త్రవేత్తలు. ఈ వస్తువులు క్రీస్తు పూర్వం 3000 నాటి కారల్ నాగరికత స్థాయిని సూచిస్తున్నట్టు స్పష్టమవుతోంది. కారల్‌కు సమీపంగా ఉండటం గమనార్హం పెనికో నగరం కారల్ పిరమిడ్లు, నీటిపారుదల వ్యవస్థలు వంటి అద్భుత నిర్మాణాలకు సమీపంలోనే ఉండటంతో ఇది కారల్ నాగరికతలో భాగమే అయ్యుండవచ్చని అభిప్రాయపడుతున్నారు. కారల్ కథనం ఇప్పటికీ సవాళ్లతో నిండినది. కారల్ కథనం ఇప్పటికీ సవాళ్లతో నిండినది. కానీ పెనికో నగరం దాని అనుబంధంగా ఎంతో విలువైన సమాచారాన్ని అందించనుందన్న నమ్మకంతో పరిశోధకులు ముందుకు సాగుతున్నారు. పెనికో ఆవిష్కరణ: అమెరికా చరిత్రకు కొత్త దారులు ఈ వినూత్న ఆవిష్కరణ అమెరికా ఖండపు పురాతన చరిత్రపై కొత్త అధ్యాయాన్ని తెరిచే అవకాశం కల్పిస్తోంది. ఆసియా, మధ్యప్రాచ్యంలో నాగరికతలు వెలసిన దశలోనే పెనికో వంటి నగరం అమెరికాలో ఉండటం, అక్కడి ప్రజల అభివృద్ధిని చాటుతోంది.

## కొన్ని పనుల్లో మానవ మేధస్సు అవసరం : బిల్ గేట్స్

**ఇప్పటి డిజిటల్ యుగంలో,** ప్రతి ఒక్కరికీ ఒక ప్రశ్న తప్పకుండా తలెత్తుతుంది. నా ఉద్యోగం భవిష్యత్తులో ఏఐ వల్ల మాయం అయిపోతుందా?" ఈ ఆందోళనకు సంబంధించి మైక్రోసాఫ్ట్‌సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ ఇచ్చిన సమాధానం ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆయన మాట్లాడుతూ, కొన్ని వృత్తులు ఏ స్థాయిలో కూడా ఏఐ ప్రవర్తన వల్ల పూర్తిగా ప్రభావితమయ్యే అవకాశాలు తక్కువగానే ఉంటాయని స్పష్టం చేశారు బిల్ గేట్స్ అభిప్రాయం ప్రకారం, మొదటిగా, కోడర్లు అంటే ప్రోగ్రామర్లు వీరి పనిని తాత్కాలికంగా ఏఐ చేయగలిగినా, అసలైన సాంకేతిక దృష్టి, యూజర్ అవసరాలను అర్థం చేసుకుని సొల్యూషన్స్ తయారు చేయడం, డిజైన్ మెరుగుదల వంటి ముఖ్యమైన పనుల్లో మానవ మేధస్సు లేకపోతే అసలు పని జరగదు. ఎప్పటికీ మనుషుల పర్యవేక్షణ అవసరమే రెండవది ఎనర్జీ రంగం న్యూక్లియర్ ఎనర్జీ నుంచి రిన్యూవబుల్ సోర్స్ వరకు అన్నీ చాలా నాజూకుగా పనిచేస్తాయి. ఈ రంగంలో ఓ చిన్న తప్పు చాలా పెద్ద నష్టాన్ని తీసుకురావచ్చు. అందుకే ఈ రంగంలో ఎప్పటికీ మనుషుల పర్యవేక్షణ అవసరమే. మూడవది బయాలజీ, జీవశాస్త్ర పరిశోధనలు. ఇవి కేవలం డేటాతో జరగవు. జీవ వ్యవస్థలపై లోతైన అవగాహన, ప్రయోగాత్మక ఆలోచనలు, అసాధారణ దృష్టికోణాలు ఇవన్నీ మానవ మేధస్సుకు మాత్రమే సాధ్యమవుతాయి. ఈ మూడు రంగాలవారి పనితనం, ఆలోచనా సరళి, ఎమోషనల్ ఇంటెలిజెన్స్ అన్నీ కలిసి ఒక విలక్షణతను కలిగిస్తాయి. అది ఆర్టిఫికల్ ఇంటెలిజెంట్ టూల్‌తో పోల్చలేము.

# ఇరాన్ పై మళ్లీ దాడి చేస్తారా.. ట్రంప్ సమాధానం ఇదే

**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్** తాజాగా మీడియాతో మాట్లాడుతుండగా, ఓ రిపోర్టర్ ఆయనను మీరు మళ్లీ ఇరాన్ పై దాడి చేస్తారా?"



అని ప్రశ్నించారు. దీనికి ట్రంప్ ఆశ్చర్యకరంగా స్పందించారు. ఇరాన్‌పై మళ్లీ దాడి చేయాల్సిన అవసరం ఉందని నేను అనుకోవడం లేదు. అలాంటి ఆలోచన కూడా నాకు లేదు," అని స్పష్టం చేశారు. ఆయన మాటల్లో తటస్థతతో పాటు, తలనొప్పులను నివారించాలనే దృక్పథం కనిపించింది. ఇరాన్ పరిస్థితుల్లో మార్పు ఉందా? ట్రంప్ వ్యాఖ్యల్లో మరో ఆసక్తికర అంశం ఇది – ఇరాన్ ఇప్పుడు భిన్నంగా ఉంది. రెండు వారాల క్రితం ఉన్న ఇరాన్ ఒకటి, ఇప్పుడు ఉన్నది మరోటి" అని అన్నారు. దీనివల్ల అక్కడి రాజకీయ, వ్యూహాత్మక పరిస్థితుల్లో మార్పు జరిగిందని అర్థమవుతోంది. ట్రంప్ చెప్పిన ఈ మాటలు అక్కడ మారుతున్న శాసన, శాంతి దృక్పథాలను సూచిస్తున్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డిప్లొమసీకి దారి తెరుస్తుందా? ట్రంప్ వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతున్నది – అమెరికాఇరాన్ సంబంధాల్లో మరింత ఉద్రిక్తతలు తలెత్తకుండా ఉండేందుకు దౌత్యం మార్గమే ఉపశమనం అని ఆయన భావిస్తున్నట్టుగా ఉంది. వాళ్లు నన్ను కలవాలని చూస్తున్నారు" అనే ట్రంప్ మాటలు, ఇరాన్ తపించవలసిన అవసరం లేదన్న భావనకు అద్దం పడుతున్నాయి. ఈ వ్యాఖ్యలతో అమెరికాఇరాన్ భవిష్యత్ సంబంధాలపై కొత్త చర్చలు ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# చైనా టూరిజం బెస్ట్: 70కి పైగా దేశాలకు వీసా రహిత ప్రవేశం

**చైనా** తన వీసా విధానాన్ని ఊహించని స్థాయికి సడలించింది. ప్రస్తుతం 74 దేశాల పౌరులు వీసా లేకుండా 30 రోజుల పాటు చైనాలో ఉండే అర్హత పొందారు. ఇది పర్యాటక రంగాన్ని, దేశ ఆర్థిక వ్యవస్థను, అంతర్జాతీయ పరంగా మృదువైన శక్తిని పెంచే ప్రయత్నంగా చూస్తున్నారు. వీసా రహిత ప్రయాణాలతో టూరిజం భారీగా పెరుగుతుంది 2024లో ఇప్పటివరకు 20 మిలియన్లకు పైగా విదేశీ పర్యాటకులు వీసా లేకుండా చైనా పర్యటించారు, ఇది మొత్తం సందర్శకులలో మూడింట ఒక వంతు. 2023లో కేవలం 13.8 మిలియన్ల మంది మాత్రమే చైనా పర్యటించగా, ఇప్పుడు ఈ సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువ. వీసా మినహాయింపు పొందిన దేశాలు 2023 చివర్లో చైనా ప్రభుత్వం ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, నెదర్లాండ్స్, స్పెయిన్, మలేషియా వంటి దేశాలకు వీసా మినహాయింపు ప్రకటించింది. తర్వాత లాటిన్ అమెరికా, మిడ్



ఈస్ట్, ఉజ్బెకిస్తాన్ దేశాలు కూడా జతయ్యాయి. జూలై 16 నాటికి అజర్‌బైజాన్ చేరికతో ఈ సంఖ్య 75కు చేరనుంది. దాదాపు మూడింట రెండు వంతుల దేశాలకు ఒక సంవత్సరం ట్రయల్ ప్రాతిపదికన వీసా రహిత ప్రవేశం మంజూరు చేయబడింది. నార్వేజియన్ యాత్రికుడు ఓయ్‌స్టీన్ స్పోర్‌షీమ్‌కు, దీని అర్థం అతని కుటుంబం ఇకపై పర్యాటక వీసా కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఓస్లోలోని చైనా రాయబార కార్యాలయానికి రెండుసార్లు సందర్శనలు చేయాల్సిన అవసరం లేదు, ఇది ఇద్దరు పిల్లలతో సమయం తీసుకునే మరియు ఖరీదైన ప్రక్రియ. వారు చాలా తరచుగా తెరవరు, కాబట్టి ఇది చాలా కష్టంగా ఉంది" అని ఆయన అన్నారు. పర్యాటకులకు ప్రయోజనం: తక్కువ ఖర్చుతో ఎక్కువ సౌలభ్యం వీసా కోసం దరఖాస్తు ప్రక్రియ నానాటికి ఖర్చుతో కూడినదిగా ఉండటంతో, పర్యాటకులకు ఇది గొప్ప ఊరట.

# క్యూ1 అప్‌డేట్‌తో 5 పతనం, విశ్లేషకులు ఆశాజనకంగా ఉన్నారు

**టైటాన్ కంపెనీ లిమిటెడ్,** భారతదేశం యొక్క వినియోగ ఉత్పత్తుల రంగంలో ప్రముఖ నామం, ఇటీవలి క్యూ1 నీత్రి26 వ్యాపార నవీకరణ తర్వాత పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. టాటా గ్రూప్‌లో భాగమైన టైటాన్, జ్యువెలరీ, వాచ్‌లు మరియు ఐవేర్ మార్కెట్‌లలో తన ఆధిపత్యానికి ప్రసిద్ధి చెందింది. అయితే, ఇటీవలి త్రైమాసిక పనితీరుపై మార్కెట్ స్పందనలు మిశ్రమంగా ఉన్నాయి, టైటాన్ షేర్ ధర గణనీయమైన హెచ్చుతగ్గులను చవిచూసింది. ఈ వ్యాసం టైటాన్ షేర్ ధరకు సంబంధించిన తాజా వార్తలు, క్యూ1 పనితీరు, మార్కెట్ సెంటిమెంట్ మరియు పెట్టుబడిదారులు భవిష్యత్తులో ఏమి ఆశించవచ్చో వివరిస్తుంది, శీనివీ కోసం ఆప్టిమైజ్ చేయబడి టైటాన్ స్టాక్‌ను ట్రాక్ చేసే వారికి విలువైన సమాచారాన్ని అందిస్తుంది. టైటాన్ క్యూ1 నీత్రి26 వ్యాపార నవీకరణ టైటాన్ కంపెనీ లిమిటెడ్ జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికానికి సంబంధించిన 1 నీత్రి26 వ్యాపార నవీకరణను విడుదల చేసింది. కంపెనీ తన వినియోగ వ్యాపారంలో, దేశీయ మరియు అంతర్జాతీయ కార్యకలాపాలు కలిపి, సంవత్సరానికి 20 బలమైన వృద్ధిని నమోదు చేసింది. కీలక అంశాలు: జ్యువెలరీ విభాగం: దేశీయ జ్యువెలరీ వ్యాపారం వివాహ మరియు పండుగ సీజన్‌లలో బలమైన డిమాండ్ కారణంగా 18 వృద్ధిని సాధించింది. వాచ్‌లు మరియు వేరబుల్స్: ఈ విభాగం 23 వృద్ధిని చూసింది, ప్రీమియం మరియు స్మార్ట్ వేరబుల్స్‌పై వినియోగదారుల ఆసక్తి పెరగడాన్ని ప్రతిబింబిస్తుంది. ఐవేర్ వ్యాపారం: ఐవేర్ విభాగం 12 వృద్ధిని నమోదు చేసింది, పోటీ మార్కెట్‌లో స్థిరమైన పురోగతిని సూచిస్తుంది. అంతర్జాతీయ వ్యాపారం: టైటాన్ యొక్క అంతర్జాతీయ కార్యకలాపాలు 49 ఆకట్టుకునే వృద్ధిని సాధించాయి, దాని




ప్రపంచ విస్తరణను ప్రదర్శిస్తున్నాయి. ఈ బలమైన వృద్ధి సంఖ్యలు ఉన్నప్పటికీ, మార్కెట్ స్పందన పూర్తిగా సానుకూలంగా లేదు, ఫలితంగా టైటాన్ షేర్ ధరలో గణనీయమైన పతనం జరిగింది. టైటాన్ షేర్ ధర కదలిక జులై 8, 2025న, టైటాన్ కంపెనీ లిమిటెడ్, భారతదేశం యొక్క వినియోగ ఉత్పత్తుల రంగంలో ప్రముఖ నామం, ఇటీవలి క్యూ1 నీత్రి26 వ్యాపార నవీకరణ తర్వాత పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. టాటా గ్రూప్‌లో భాగమైన టైటాన్, జ్యువెలరీ, వాచ్‌లు మరియు ఐవేర్ మార్కెట్‌లలో తన ఆధిపత్యానికి ప్రసిద్ధి చెందింది. అయితే, ఇటీవలి త్రైమాసిక పనితీరుపై మార్కెట్ స్పందనలు మిశ్రమంగా ఉన్నాయి, టైటాన్ షేర్ ధర గణనీయమైన హెచ్చుతగ్గులను చవిచూసింది. ఈ వ్యాసం టైటాన్ షేర్ ధరకు సంబంధించిన తాజా వార్తలు, క్యూ1 పనితీరు, మార్కెట్ సెంటిమెంట్ మరియు పెట్టుబడిదారులు భవిష్యత్తులో ఏమి ఆశించవచ్చో వివరిస్తుంది, శీనివీ కోసం ఆప్టిమైజ్ చేయబడి టైటాన్ స్టాక్‌ను ట్రాక్ చేసే వారికి విలువైన సమాచారాన్ని అందిస్తుంది.

## 100 గ్రాములకు రూ.5,500 పెరిగిన పసిడి ధరలు



**పసిడి ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ** ఈ రోజు పెరిగాయి. గత మూడు రోజుల నుంచి తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు ఈ రోజు స్వల్పంగా పెరిగాయి. అంతర్జాతీయంగా నెలకున్న పరిస్థితుల ప్రభావంతో బంగారం ధరలు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకోబోయే కీలక నిర్ణయాల ప్రభావం కూడా బంగారం ధరలపై పడుతోంది. నిన్న తగ్గిన బంగారం ధరలు నేడు మళ్లీ పెరగడంతో పసిడి ప్రియుల్లో నిరాశ నెలకొందనే చెప్పుకోవచ్చు. ఇదిలా ఉంటే అమెరికాలో ఆగస్ట్ 1 నుంచి డొనాల్డ్ ట్రంప్ విధించిన అధిక టారిఫ్‌లు అమలులోకి రానున్నాయి. అమెరికా అధ్యక్షుడు ఇప్పటికే 10 ప్రాథమిక టారిఫ్‌ను అమలు చేశారు. అయితే ఎక్కువ దేశాలకు ఈ టారిఫ్ అమలు తేదీని వాయిదా వేశారు. ట్రేడింగ్ ఎకనామిక్స్ నివేదిక ప్రకారం.. అమెరికా ఇప్పటికీ అనేక బహుళ వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసే దశలో ఉంది. రేపటి నుంచి కొత్త అధిక సుంకాల రేట్లను ఇతర దేశాలకు తెలియజేయనుంది. ఈ సుంకాలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి రానున్నాయి. అంటే, ఈ మూడు వారాలు ప్రభావిత దేశాలకు చర్చలు కొనసాగించడానికి గడువుగా ఉన్నాయి. ఈ వార్తలతో పాటు గత వారం విడుదలైన బలమైన అమెరికా ఉద్యోగాల డేటా వలన ఫెడరల్ రిజర్వ్ త్వరలో వడ్డీ రేట్లను తగ్గించవచ్చన్న అంచనాలను తగ్గించింది. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో సుంకాల ప్రభావం ఉంటుంది కాబట్టి, ఫెడ్ జూలైలో రేట్లు తగ్గించకుండా ఉండే అవకాశం ఉంది. మార్కెట్లు కూడా ఇప్పుడు సంవత్సరాంతానికి గరిష్ఠంగా రెండు తక్కువ వడ్డీ రేట్ల కోతలే ఉంటాయని భావిస్తున్నాయి. ఈ అంశాలతో బంగారం ధరలు నిన్న తగ్గుముఖం పట్టినా మళ్లీ ఈ రోజు పెరిగాయి. గళవారం భారతదేశంలో బంగారం ధరలు జూలై 8 తేదీ మంగళవారం భారతదేశంలో బంగారం ధరలను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల గ్రాము బంగారం ధర 55 రూపాయలు పెరిగింది. ప్రస్తుతం గ్రాము బంగారం ధర రూ.9,884 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 22 క్యారట్ల గ్రాము బంగారం ధర రూ.50 పెరిగి 9,060 వద్ద ట్రేడ్ అవుతోంది. ఇక 18 క్యారట్ల గ్రాము బం గారం ధర రూ. 41 పెరిగి రూ.7,413 వద్ద ట్రేడ్ అవుతోంది. 100 గ్రాముల 24 క్యారట్ల బంగారం ధర రూ. 5500 పెరిగి 9,88, 400కు చేరుకుంది. ఇక 2 క్యారెట్ల 100 గ్రాముల బంగారం ధర రూ. 5000 పెరిగి 9,01,000కు చేరుకుంది.

# నేపాల్‌చైనా సరిహద్దులో భారీ వరదలు

**నేపాల్ చైనా** సరిహద్దు ప్రాంతాన్ని భారీ వర్షాలు కమ్ముకున్నాయి. ఈ వర్షాల ప్రభావంతో ఆకస్మికంగా వచ్చిన వరదలు తీవ్ర బీభత్సం సృష్టించాయి. ముఖ్యంగా భోటెకోషి నది ఉప్పొంగడంతో పరిసర ప్రాంతాలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. మితేరి వంతెన కూలిన ఘటన భోటెకోషి నది ప్రవాహం పెరగడంతో మితేరి వంతెన పూర్తిగా నీట మునిగింది. వరద ఉధృతి కారణంగా వంతెన పూర్తిగా కొట్టుకుపోయింది. ఈ వంతెన చైనానేపాల్ వాణిజ్య మార్గానికి కీలకంగా పనిచేస్తోంది. డ్రైపోర్టులో నిలిపిన వాహనాలపై ప్రభావం నదీ తీరాన ఉన్న డ్రైపోర్టులో నిలిపి ఉంచిన వాణిజ్య వాహనాలు వరద ఉధృతికి గురయ్యాయి. మోటారు వాహనాలు, భారీ ట్రక్కులు, ట్రెలర్లు కలిపి సుమారు 200కి పైగా వాహనాలు వరదలో కొట్టుకుపోయినట్లు అధికారులు తెలిపారు. ప్రభావిత ప్రాంతాల్లో హై అలర్ట్ వర్షాలు ఇంకా కొనసాగుతున్న నేపథ్యంలో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. స్థానికులను అప్రమత్తం చేయడంతో పాటు, సహాయ చర్యలు వేగవంతం చేశారు. చైనానేపాల్ మైత్రీ వాణిజ్య మార్గాలపై ఇది తీవ్ర ప్రభావం చూపవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. పరిస్థితి పై నిఘా ప్రభావిత ప్రాంతాల్లో శాంతి భద్రతలు, రవాణా వ్యవస్థపై ప్రభావం తీవ్రంగా కనిపిస్తోంది. సంబంధిత ప్రభుత్వ యంత్రాంగాలు సంఘటన స్థలానికి చేరుకుని మౌలిక వసతుల పునరుద్ధరణ పనుల్లో నిమగ్నమయ్యాయి. నదీ నుంచి వరద ఉధృతం రావడంతో నదీ తీరం వెంబడి డ్రైపోర్టులో నిలిపి ఉంచిన వాహనాలు కొట్టుకుపోయాయి. 200లకు పైగా వాహనాలు ఈ వరదల్లో కొట్టుకుపోయాయని అధికారులు తెలిపారు. నేపాల్‌లో వరదలు ఎందుకు వస్తాయి? నేపాల్‌లో వరదలు



ప్రధానంగా భారీ మాన్సూన్ వర్షాల వల్ల సంభవిస్తాయి. అందు తోపాటు, కండరాలు ఉన్న కొండ ప్రదేశాలు, అట్టడుగు మట్టిని కాపాడే చెట్ల తొలగింపు (వననశనం), మరియు ఆక్రమణలతో కూ డిన అసమర్థ మైన భూవినియోగ విధానాలు కూడా కొట్టుకుపోతున్న నేలలు మరియు నేలచరాయిల కి దారితీస్తాయి. వర్షాల వల్ల నదులు, సరస్సులు, చెరువుల వంటి జలమూలాల్లో నీటి స్థాయి అ ధికమై, అవి ఒండిగా పొంగి పొర్లినప్పుడు వర దలు సంభవిస్తాయి. ఈ వరదలు బాధిత ప్రాం తాల్లో నివసించే ప్రజలకు తీవ్రమైన సమస్యలు కలిగిస్తాయి. ప్రజల సాధారణ జీవనాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. అంతేకాకుండా, వ్యవ సాయ పంటలనునాశనం చేస్తాయి, దీని వల్ల రైతులకు ఆర్థిక నష్టం కలుగుతుంది.


## ప్రతీకార సుంకాల విధింపు మరోసారి వాయిదా వేసిన ట్రంప్

రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ .. వలసలు, సుంకాల విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. భారత్ సహా అమెరికాకు ముఖ్య వాణిజ్య భాగస్వాములుగా ఉన్న దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై వాణిజ్య భాగస్వామ్య దేశాలు చర్చించేందుకు సమయం ఇస్తూ వస్తోన్న ట్రంప్.. తాజాగా సుంకాల విధింపును మరోసారి వాయిదా వేశారు. ఆగస్టు 1 నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయాలని నిర్ణయించుకున్నారు. అగ్రరాజ్యం అమెరికాకు ఆసియాలో కీలక భాగస్వాములుగా ఉన్న జపాన్ , దక్షిణ కొరియా దేశాలపై పెద్ద ఎత్తున సుంకాలు విధించేందుకు సిద్ధమయ్యారు. ఈరెండు దేశాలపై 25 శాతం సుంకాలు విధించబోతున్నట్లు ట్రంప్ సోమ పోస్ట్ చేశారు. అయితే జపాన్, దక్షిణ కొరియా దేశాలు ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. సుంకాలు పెంచితే వాటి ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు నష్టపోతాయని హెచ్చరించారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. మీరు ఏ కారణాలవల్ల సుంకాలను పెంచినా ఇప్పుడు మేం విధించిన 25శాతానికి అదనంగా ఆ సుంకాలను వేస్తాం అని హెచ్చరించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి వస్తాయని తెలిపారు. అలానే మిగిలిన దేశాలకు కూడా ప్రతీకార సుంకాల గడువును ఆగస్టు 1 వరకు పొడిగించారు. భారత్, అమెరికా మధ్య త్వరలో ఒప్పందం కు దిరే అవకాశంసుంకాల ఉపశమానికి ఇచ్చిన గడువు రేపటితో అనగా జులై 9, బుధవారంతో ముగియనుంది. ఈ క్రమంలోనే ట్రంప్ మరోసారి దానిని ఆగస్టు 1 వరకు పొడిగించారు. ఈలోగా చర్చల



వారం నాడు ప్రకటించారు. జపాన్, దక్షిణ కొరియాలపై 25 సుంకాలు రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్, వలసలు, సుంకాలను కఠినతరం చేస్తున్నారు. భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు విధించేందుకు సిద్ధమయ్యారు. జపాన్, దక్షిణ కొరియాలపై 25 సుంకాలు విధిస్తూ ఆగస్టు 1 నుంచి అమలు చేయనున్నారు. భారత్‌కు కూడా సుంకాల విధింపుపై చర్చించేందుకు కాస్త సమయం దొరికినట్లైంది. మరి ఈ సుంకాల విధింపు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలియాలంటే.. మరి కాస్త సమయం వేచి చూడాలి. ట్రంప్ ప్రభుత్వం ఆసియాలోని జపాన్, దక్షిణ కొరియా దేశాలకు భారీ షాక్ ఇచ్చింది. ఈ రెండు దేశాలపై ప్రతీకార సుంకాలను 25 శాతం విధిస్తూ.. ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి వస్తాయని తెలిపింది. అంతేకాదు, భారత్‌కు కూడా మరికొంత గడువు ఇచ్చింది. సుంకాల విషయంలో చర్చలు జరిపేందుకు ఆగస్టు 1 వరకు టైమ్ ఇచ్చింది. ఆ తర్వాత భారీ సుంకాలు తప్పవని హెచ్చరించింది. పాన్, దక్షిణ కొరియా నేతలకు లేఖలు ఈ క్రమంలో ట్రంప్.. జపాన్, దక్షిణ కొరియా నేతలకు లేఖలు రాశారు. వాటిని తన ట్రూత్ సోషల్ మీడియాలో కు రావాలని ఒత్తిడి చేస్తున్నారు. రావాలని ఒత్తిడి చేస్తున్నారు. ఒప్పందాలు కుదుర్చుకోని దేశాలకు లేఖలు పంపడం మొదలు పెట్టింది అమెరికా ప్రభుత్వం. ఆగస్టు 1 నుంచి భారీ సుంకాలు విధిస్తామని హెచ్చరిస్తోంది. ట్రంప్ నిర్ణయంతో భారత్‌కు సుంకాల విషయంలో కాస్త ఊరట లభించినట్లైంది. సుంకాల విధింపు మరి కొన్ని రోజులు వాయిదా పడింది. ఈలోపు భారత్, అమెరికా మధ్య త్వరలో ఒప్పందంకు దిరే అవకాశం ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ 2న ట్రంప్ ప్రతీకార సుంకాలు విధిస్తామని చెప్పడం తో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడింది. దేశాల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో మధ్యవాణిజ్య యుద్ధాలు మొదల య్యాయి. స్టాక్ మార్కెట్లు పడిపోవడంతో ట్రంప్ సుంకాలను 90 రోజుల పాటు వాయిదా వేశారు. ఆ గడువు బుధవారంతో ముగియనుంది. ఈ క్రమంలో మరోసారి దాన్ని వాయిదా వే స్తూ.. ఆగస్టు 1 నుంచి విధించేందుకు సిద్ధమ య్యారు .ట్రంప్ సుంకాలు చట్టబద్ధమైనవేనా? అన్ని దిగు మతులను ప్రభావితం చేసే విస్తృత, సార్వత్రిక సుంకాలను విధించడానికి అతను అం తర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద అపూ ర్వమైన అధికారాలను కూడా ఉప యోగించాడు.

# చైనాకు భారీ షాకిచ్చిన ముఖేష్ అంబానీ



**రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా** బాధ్యతలు స్వీకరించిన డొనాల్డ్ ట్రంప్ .. వలసలు, సుంకాల విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. భారత్ సహా అమెరికాకు ముఖ్య వాణిజ్య భాగస్వాములుగా ఉన్న దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే దీనిపై వాణిజ్య భాగస్వామ్య దేశాలు చర్చించేందుకు సమయం ఇస్తూ వస్తోన్న ట్రంప్.. తాజాగా సుంకాల విధింపును మరోసారి వాయిదా వేశారు. ఆగస్టు 1 నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయాలని నిర్ణయించుకున్నారు. అగ్రరాజ్యం అమెరికాకు ఆసియాలో కీలక భాగస్వాములుగా ఉన్న జపాన్ , దక్షిణ కొరియా దేశాలపై పెద్ద ఎత్తున సుంకాలు విధించేందుకు సిద్ధమయ్యారు. ఈరెండు దేశాలపై 25 శాతం సుంకాలు విధించబోతున్నట్లు ట్రంప్ సోమవారం నాడు ప్రకటించారు. జపాన్, దక్షిణ కొరియాలపై 25 సుంకాలు రెండోసారి అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన ట్రంప్, వలసలు, సుంకాలను కఠినతరం చేస్తున్నారు. భారత్ సహా పలు దేశాలపై ప్రతీకార సుంకాలు విధించేందుకు సిద్ధమయ్యారు. జపాన్, దక్షిణ కొరియాలపై 25 సుంకాలు విధిస్తూ ఆగస్టు 1 నుంచి అమలు చేయనున్నారు. భారత్‌కు కూడా సుంకాల విధింపుపై చర్చించేందుకు కాస్త సమయం దొరికినట్లైంది. మరి ఈ సుంకాల విధింపు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలియాలంటే.. మరి కాస్త సమయం వేచి చూడాలి. ట్రంప్ ప్రభుత్వం ఆసియాలోని జపాన్, దక్షిణ కొరియా దేశాలకు భారీ షాక్ ఇచ్చింది. ఈ రెండు దేశాలపై ప్రతీకార సుంకాలను 25 శాతం విధిస్తూ.. ఆగస్టు 1 నుంచి ఇది అమల్లోకి వస్తాయని తెలిపింది. అంతేకాదు, భారత్‌కు కూడా మరికొంత గడువు ఇచ్చింది. సుంకాల విషయంలో చర్చలు జరిపేందుకు ఆగస్టు 1 వరకు టైమ్ ఇచ్చింది. ఆ తర్వాత భారీ సుంకాలు తప్పవని హెచ్చరించింది. పాన్, దక్షిణ కొరియా నేతలకు లేఖలు ఈ క్రమంలో ట్రంప్.. జపాన్, దక్షిణ కొరియా నేతలకు లేఖలు రాశారు. వాటిని తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. అయితే జపాన్, దక్షిణ కొరియా దేశాలు ట్రంప్ నిర్ణయాన్ని వ్యతిరేకించాయి. సుంకాలు పెంచితే వాటి ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు నష్టపోతాయని హెచ్చరించారు. దీనిపై ట్రంప్ స్పందిస్తూ.. మీరు ఏ కారణాలవల్ల సుంకాలను పెంచినా ఇప్పుడు మేం విధించిన 25శాతానికి అదనంగా ఆ సుంకాలను వేస్తాం అని హెచ్చరించారు. ఆగస్టు 1 నుంచి ఇవి అమల్లోకి వస్తాయని తెలిపారు. అలానే మిగిలిన దేశాలకు కూడా ప్రతీకార సుంకాల గడువును ఆగస్టు 1 వరకు పొడిగించారు. భారత్, అమెరికా మధ్య త్వరలో ఒప్పందం కుదిరే అవకాశం సుంకాల ఉపశమానికి ఇచ్చిన గడువు రేపటితో అనగా జులై 9, బుధవారంతో ముగియనుంది. ఈ క్రమంలోనే ట్రంప్ మరోసారి దానిని ఆగస్టు 1 వరకు పొడిగించారు. ఈలోగా చర్చలకు రావాలని ఒత్తిడి చేస్తున్నారు. ఒప్పందాలు కుదుర్చుకోని దేశాలకు లేఖలు పంపడం మొదలుపెట్టింది అమెరికా ప్రభుత్వం. ఆగస్టు 1 నుంచి భారీ సుంకాలు విధిస్తామని హెచ్చరిస్తోంది. ట్రంప్ నిర్ణయంతో భారత్‌కు సుంకాల విషయంలో కాస్త ఊరట లభించినట్లైంది. సుంకాల విధింపు మరి కొన్ని రోజులు వాయిదా పడింది. ఈలోపు భారత్, అమెరికా మధ్య త్వరలో ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ ఏడాది ఏప్రిల్ 2న ట్రంప్ ప్రతీకార సుంకాలు విధిస్తామని చెప్పడంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందుల్లో పడింది. దేశాల మధ్య వాణిజ్య యుద్ధాలు మొదలయ్యాయి. స్టాక్ మార్కెట్లు పడిపోవడంతో ట్రంప్ సుంకాలను 90 రోజుల పాటు వాయిదా వేశారు. ఆ గడువు బుధవారంతో ముగియనుంది. ఈ క్రమంలో మరోసారి దాన్ని వాయిదా వేస్తూ.. ఆగస్టు 1 నుంచి విధించేందుకు సిద్ధమయ్యారు . ట్రంప్ సుంకాలు చట్టబద్ధమైన వేనా? అన్ని దిగుమతులను ప్రభావితం చేసే విస్తృత, సార్వత్రిక సుంకాలను విధించడానికి అతను అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికారాల చట్టం కింద అపూర్వమైన అధికారాలను కూడా ఉపయోగించాడు. యొక్క ఈ ఉపయోగం రాజ్యాంగ విరుద్ధమని సమాఖ్య కోర్టులు తీర్పు ఇచ్చినప్పటికీ, అప్పీల్ పెండింగ్‌లో ఉన్న నిర్ణయాలు నిలిపివేయబడ్డాయి, తద్వారా సుంకాలు అమలులో ఉండటానికి వీలు కల్పించింది.

## టెక్సాస్‌లో భారీ వరదలు : మృతుల సంఖ్య 100 దాటింది

**అమెరికాలోని** టెక్సాస్ రాష్ట్రంలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇప్పటివరకు మృతుల సంఖ్య 100 దాటినట్లు అధికారులు ధృవీకరించారు. మిగిలిన మృతదేహాల కోసం రెస్క్యూ బృందాలు ఇంకా గాలింపు కొనసాగిస్తున్నాయి. వేసవి శిబిరంలో ప్రాణ నష్టం – 27 మంది బాలికలు మృతి జూలై 4 సెలవు వారాంతంలో విపత్తు సంభవించింది. గ్వాడాలుపే నది ఒడ్డున ఉన్న క్యాంప్ మిస్టిక్‌లో ఉన్న 27 మంది బాలికలు మరియు కౌన్సెలర్లు వరదల వల్ల మృతిచెందారు. ఇది ఒక క్రైస్తవ బాలికల వేసవి శిబిరం. భవిష్యవాణి ప్రకారం మరిన్ని వర్షాలు అవకాశం మట్టిలో తడిగా ఉండటంతో, మరిన్ని వర్షాలు వస్తే విపత్కర పరిస్థితి ఏర్పడుతుంది" అని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. హెలికాప్టర్లు, పడవలు, శునక బృందాలు, 1,750 మంది సిబ్బంది అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ వరదలను 100 సంవత్సరాల్లో జరిగే ఘోరమైన విపత్తు"గా అభివర్ణించారు. ఇదే సమయంలో వెదర్ హెచ్చరిక వ్యవస్థలపై ట్రంప్ ప్రభుత్వాన్ని విమర్శించిన వారిని వైట్ హౌస్ ఖండించింది. కొంతమంది నివాసితులు మరియు తల్లిదండ్రులు వరద హెచ్చరికలు సమయానికి అందలేదని ఆరోపిస్తున్నారు. వాతావరణ నిపుణులు విజూళీ సమయానికి అంచనాలు పంపించిందని, కానీ వాటి వ్యాప్తి లోపించిందని పేర్కొన్నారు. కానీ దక్షిణ మరి యు మధ్య టెక్సాస్‌లోని ఈ ప్రాంతంలో మరి ంత బలమైన వరదహెచ్చరిక వ్యవస్థలు లేకపో వడాన్ని కొంతమంది నివాసితులు ప్రశ్ని స్తున్నారు – ఇక్కడ ఇటువంటి వరదలు చాలా తరచుగా జరుగుతాయి.

వార్త

నాకు విద్యార్థి హృదయం ఉంది, కాబట్టే నేనేప్పటికీ నేర్చుకుంటూనే ఉంటాను.

డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలామ్

# ఆర్సీబీ బౌలర్ యశ్ దయాల్ పై కేసు నమోదు



**రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున** ఆడుతున్న పేసర్ యశ్ దయాల్ పై ఘజియాబాద్ కు చెందిన ఓ యువతి లైంగిక వేధింపుల ఆరోపణలతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాను గత ఐదేళ్లుగా యశ్‌తో రిలేషన్షిప్‌లో ఉన్నానని పేర్కొన్న ఆమె, అతను పెళ్లి చేసుకుంటానని నమ్మించి తనను మోసం చేశాడంటూ ఆరోపించారు. అధికారిక ఫిర్యాదు వివరాలు జూన్ 21న ముఖ్యమంత్రి ఆన్‌లైన్ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా బాధితురాలు మొదట ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రాథమిక విచారణ జరిపిన ఇందిరాపురం పోలీసులు, భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 69 కింద యశ్ దయాల్ పై కేసు నమోదు చేశారు. ఈ సెక్షన్ ప్రకారం నేరం రుజువైతే పదేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉంది. బాధితురాలి ఆరోపణలు ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌కు చెందిన బాధితురాలు, తాను యశ్ దయాల్‌తో గత ఐదేళ్లుగా రిలేషన్‌షిప్‌లో ఉన్నానని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్రమంలో యశ్ దయాల్ తనను పెళ్లి చేసు కుంటానని పదేపదే నమ్మించి శారీరక సంబంధం పెట్టుకున్నాడని ఆమె ఆరోపించారు. తనను అతని కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేశాడని, వారంతా తననే కోడలిగా చేసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. యశ్ దయాల్ ప్రవర్తన వల్ల తాను తీవ్రమైన డిప్రెషన్‌లోకి వెళ్లానని, మానసిక వేదన తట్టుకోలేక చాలాసార్లు ఆత్మహత్యా యత్నం కూడా చేశానని బాధితురాలు తన ఫిర్యాదులో ఆవేదన వ్యక్తం చేశారు. యశ్‌కు ఇతర యువతులతో కూడా సంబంధాలున్నాయని, ఇది తనను మానసికంగా కుంగదీసిందని ఆమె ఆరోపించారు.

# 14 దేశాలపై ట్రంప్ కొత్త వాణిజ్య సుంకాల బాంబు

**అప్పటిలోపు కొత్త వాణిజ్య ఒప్పందాలు** కుదరకపోతే పెరిగిన దిగుమతి సుంకాలను అమలు చేస్తామని హెచ్చరిస్తూ ఆయా దేశాలకు లేఖలు పంపినట్లు ట్రంప్ తెలిపారు. అమెరికాపై ప్రతీకార సుంకాలను విధించే దేశాలను ఉపేక్షించేది లేదన్నారు. జులై 9 డెడ్‌లైన్ ముగుస్తున్నందున, అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకోని దేశాలపై భారీ సుంకాల విధింపునకు సంబంధించిన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై ట్రంప్ సంతకం చేస్తారని వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలైన్ లీవిట్ వెల్లడించారు. మయన్మార్40 శాతం, లావోస్ - 40 శాతం, థాయ్‌లాండ్ - 36 శాతం, కాంబోడియా36 శాతం, బంగ్లాదేశ్35 శాతం, సెర్బియా35 శాతం, ఇండోనేషియా32 శాతం, సౌత్ ఆఫ్రికా - 30 శాతం, బోస్నియా అండ్ హెర్జ్‌గోవీనా - 30 శాతం, మలేషియా - 25 శాతం, ట్యునీషియా - 25 శాతం, జపాన్ - 25 శాతం, కజకిస్థాన్ 25 శాతం, సౌత్ కొరియా 25 శాతం. వాణిజ్య పన్నులు వేయడానికి కారణాలు ఏమిటి? అమెరికా ఉత్పత్తులు కొనేందుకు



నిరాకరించే దేశాలపై పెనాల్టీ విధిస్తున్నారు. అంతర్జాతీయ స్పందన ఎలా ఉంది? అంటార్జాతీయ దిగుమతిదారులు ఈ నిర్ణయాన్ని టారిఫ్ బ్లాక్ మైల్” గా భావిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నారు.

# నోబెల్ శాంతి బహుమతి ట్రంప్ పేరును ప్రతిపాదించిన నెతన్యాహు

**వైట్ హౌస్‌లో** ట్రంప్‌నెతన్యాహు సమావేశం, శాంతికి కృషి చేసినందుకే అభినందన వైట్ హౌస్‌లో కీలక భేటీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరియు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్



నెతన్యాహు మధ్య అమెరికాలోని వైట్ హౌస్‌లో సమావేశం జరిగింది. భేటీ అనంతరం వారు కలిసి లంచ్ చేశారు. ఈ సందర్భంలో నెతన్యాహు ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. నోబెల్‌కు అధికారిక సిఫారసు నెతన్యాహు, ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతికి నామినేషన్ లేఖను స్వయంగా అందజేశారు. ట్రంప్ శాంతి స్థాపన కోసం చేసిన కృషిని ప్రశంసిస్తూ, ఆయనకు ఈ గౌరవం లభించాలని కోరారు. శాంతికి ట్రంప్ కృషి చేశారనీ, ఆయనకు నోబెల్ బహుమతి రావాలి,” అంటూ నెతన్యాహు తెలిపారు. అసిమ్ ము నీ ర్ మద్దతు కూడా ఇటీవల పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అసిమ్ మునీర్ కూడా ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. ఇప్పుడు నెతన్యాహు మద్దతుతో ట్రంప్ నోబెల్ రేసులో మరింత ముందుకు వెళ్లినట్లయ్యింది. గాజా పరిస్థితిపై చర్చలు నెతన్యాహు అమెరికాలో తన పర్యటనలో గాజాలో జరుగుతున్న కాల్పులు, ఇజ్రాయెల్ ఆర్మీ చర్యలు, మరియు బందీల విడుదల అంశాలపై ట్రంప్‌తో చర్చించారు. గాజాలో హమాస్ చెరలో ఉన్న బందీలను విడుదల చేయించేందు కు సహకారం కోరినట్లు తెలుస్తోం ది. వేరువేరు సమావేశాలు ట్రంప్ తో పాటు, నెతన్యాహు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో మరియు ట్రంప్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్‌లతో విడివిడిగా సమావేశమయ్యారు. ఈ సమావేశాలు కూడా గాజా యుద్ధ పరిణామాలు, మానవహక్కుల అంశాలపైనా జరిగినట్లు సమాచారం.

డొనాల్డ్ ట్రంప్ 2016 అధ్యక్ష ఎన్నికల కోసం తన అభ్యర్థిత్వాన్ని 2015 జూన్ 14న న్యూయార్క్ సిటీలోని ట్రంప్ టవర్ వద్ద అధికారికంగా ప్రకటించారు. డోనాల్డ్ ట్రంప్ ఎక్కడ చదువుకున్నారు? డోనాల్డ్ ట్రంప్ న్యూయార్క్ మిలిటరీ అకాడమీ (1959-64), ఒక ప్రైవేట్ బోర్డింగ్ స్కూల్; బ్రోంక్స్‌లోని ఫోర్డ్‌హామ్ విశ్వవిద్యాలయం (1964-66); మరియు పెన్సి ల్వేని యా విశ్వ విద్యాలయం యొక్క వార్టన్ స్కూల్ (1966-68) లలో చదివారు.

# భారీ ఓటమి తర్వాత ఇంగ్లండ్ కీలక నిర్ణయం



**ఇంగ్లండ్ జట్టు** ఎడ్జ్‌బాస్టన్ లో టీమిండియా చేతిలో ఎదురైన 336 పరుగుల భారీ ఓటమిని తట్టుకుని, మూడో టెస్టులో తిరిగి పైచేయి సాధించేందుకు చురుగ్గా తయారవుతోంది. జులై 10న లార్డ్స్‌లో ప్రారంభమయ్యే ఈ కీలకమైన టెస్టు మ్యాచ్ కోసం పక్కా వ్యూహాలను రూపొందిస్తూ, తగిన మార్గదర్శకాలను పాటిస్తోంది. మూడో టెస్టు కోసం పేస్, బౌన్స్‌కు అనుకూలించే పిచ్‌ను సిద్ధం చేయాలని ప్రత్యేకంగా అభ్యర్థించింది. తమ ఫాస్ట్ బౌలర్లు జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్‌ల పునరాగమనంతో భారత్‌ను కట్టడి చేయాలని చూస్తోంది. పిచ్ విషయంలో ప్రత్యేక అభ్యర్థన భారత బౌలర్ల వేగానికి బలైపోయిన ఇంగ్లండ్ ఇప్పుడు పిచ్‌పై ఆధిపత్యం సాధించాలని చూస్తోంది. ఎడ్జ్‌బాస్టన్‌లోని ఫ్లాట్ పిచ్‌పై భారత బౌలర్లు మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ అద్భుతంగా రాణించి ఇంగ్లండ్‌ను దెబ్బతీశారు. దీంతో ఇప్పుడు తమ బలాన్ని నమ్ముకోవాలని ఇంగ్లండ్ నిర్ణయించుకుంది. పిచ్‌లో మరింత వేగం, బౌన్స్ ఉండేలా చూడాలని ఎంసీసీ హెడ్ గ్రౌండ్స్‌మన్‌ను కోరినట్లు ఇంగ్లండ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ తెలిపారు.“పిచ్‌లో జీవం ఉంటే మ్యాచ్ మరింత రసవత్తరంగా ఉంటుంది. ఇది కచ్చితంగా ఒక బ్లాక్‌బస్టర్ మ్యాచ్ అవుతుంది” అని ఆయన తెలిపాడు. జోఫ్రా ఆర్చర్ తిరిగొస్తున్నాడు సుదీర్ఘకాలంగా మోచేతి, వెన్నునొప్పి గాయాలతో టెస్ట్ క్రికెట్‌కు దూరమైన స్టార్ పేసర్ జోఫ్రా ఆర్చర్ ఈ మ్యాచ్‌తో తిరిగి జట్టులోకి రానున్నాడు. 2021 ఫిబ్రవరి తర్వాత ఆర్చర్ ఆడబోయే తొలి టెస్టు ఇదే కావడం విశేషం. ఫిబ్రవరి తర్వాత ఆర్చర్ ఆడబోయే తొలి టెస్టు ఇదే కావడం విశేషం. జోఫ్రా ఆర్చర్ పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నాడు. మూడో టెస్టు సెలక్షన్‌కు అతను అందుబాటులో ఉంటాడు. అతని పునరాగమనం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం” అని మెకల్లమ్ చెప్పాడు.

# టెక్సాస్‌లో భారీ వరదలు: మృతుల సంఖ్య 100 దాటింది

**అమెరికాలోని** టెక్సాస్‌రాష్ట్రంలో వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఇప్పటివరకు మృతుల సంఖ్య 100 దాటినట్లు అధికారులు ధృవీకరించారు. మిగిలిన మృతదేహాల కోసం రెస్క్యూ బృందాలు ఇంకా గాలింపు కొనసాగిస్తున్నాయి. వేసవి శిబిరంలో ప్రాణ నష్టం - 27 మంది బాలికలు మృతి జూలై 4 సెలవు వారాంతంలో విపత్తు సంభవించింది. గ్వాడాలుపే నది ఒడ్డున ఉన్న క్యాంప్ మిస్టిక్‌లో ఉన్న 27 మంది బాలికలు మరియు కౌన్సెలర్లు వరదల వల్ల మృతిచెందారు. ఇది ఒక క్రైస్తవ బాలికల వేసవి శిబిరం. భవిష్యవాణి ప్రకారం మరిన్ని వర్షాలు అవకాశం మట్టిలో తడిగా ఉండటంతో, మరిన్ని వర్షాలు వస్తే విపత్కర పరిస్థితి ఏర్పడుతుంది” అని వాతావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. హెలికాప్టర్లు, పడవలు, శునక బృందాలు, 1,750 మంది సిబ్బంది సహాయక చర్యల్లో ఉన్నారు. గవర్నర్, అధ్యక్షుడి స్పందన టెక్సాస్ గవర్నర్ గ్రెగ్ అబాట్ వర్షపాతం ఇంకా ప్రమాదకరమేనని హెచ్చరించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ వరదలను 100 సంవత్సరాల్లో జరగే ఘోరమైన విపత్తు”గా అభివర్ణించారు. ఇదే సమయంలో వెదర్ హెచ్చరిక వ్యవస్థలపై ట్రంప్ ప్రభుత్వాన్ని విమర్శించిన వారిని వైట్ హౌస్ ఖండించింది. కొంతమంది నివాసితులు మరియు తల్లిదండ్రులు వరద హెచ్చరికలు సమయానికి అందలేదని ఆరోపిస్తున్నారు. వాతావరణ నిపుణులు విజూళీ సమయానికి అంచనాలు పంపించిందని, కానీ వాటి వ్యాప్తి లోపించిందని పేర్కొన్నారు. కానీ దక్షిణ మరియు మధ్య టెక్సాస్‌లోని ఈ ప్రాంతంలో మరింత బలమైన వరదహెచ్చరిక వ్యవస్థలు లేకపోవడాన్ని కొంతమంది నివాసితులు ప్రశ్నిస్తున్నారు - ఇక్కడ ఇటువంటి వరదలు చాలా తరచుగా జరుగుతాయి, దీనిని“ఫ్లాష్ ఫ్లడ్ అల్లే” అని పిలుస్తారు. వాతావరణ శాస్త్రవేత్త డేనియల్ స్వైన్ ఈ సమస్యకు హెచ్చరిక వ్యాప్తి” వైఫల్యమే కారణమని పేర్కొన్నారు.పిల్లల ప్రాణాలు కాపాడగలిగేవని తల్లిదండ్రుల ఆవేదన నికోల్ విల్సన్ అనే తల్లి, తాను కుమార్తెలను అదే క్యాంప్ మిస్టిక్‌కు పంపించేందుకు సిద్ధమయ్యానని, ఒక చిన్న హెచ్చరిక సైరన్ మోగించి ఉంటే ప్రాణాలు మిగిలేవని అమెరికాలో పిటిషన్ వేసినట్లు తెలిపారు. గణాంకాలు - విపత్తు తీవ్రత మొత్తం మృతులు: 104 (అందులో 84 మంది కెర్ కౌంటీలో) క్యాంప్ మిస్టిక్‌లో మృతి చెందిన బాలికలు: 27 సహాయక సిబ్బంది: 1,750 మంది ప్రాంతం పేరు: ఫ్లాష్ ఫ్లడ్ అల్లీ (దక్షిణ, మధ్య టెక్సాస్).



# లండన్ లో విరాట్ కోహ్లి నివాసం బయటపెట్టిన ఇంగ్లాండ్ మాజీ క్రికెటర్

**టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లి** టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత ఆయన ఎక్కడ స్థిరపడ్డారు? అనే ప్రశ్న అభిమానులను బాగా ఆకర్షిస్తోంది. గత కొంత కాలంగా ఆయన పబ్లిక్‌గా కనిపించకపోవడం, క్రికెట్‌కు తాత్కాలిక విరామం తీసుకోవడంతో కోహ్లి ప్రస్తుతం లండన్ లోనే నివసిస్తున్నారనే వార్తలు ఎక్కువయ్యాయి. అయితే ఇది కేవలం ఊహాగానం గానే ఉన్నా, తాజాగా ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ జొనాథన్ ట్రాట్ చేసిన వ్యాఖ్యలు ఈ అంశంపై మళ్లీ చర్చను చుట్టే శాయి. ఇటీవల ఓ క్రీడా చానల్ చర్చా కార్యక్ర మంలో మా ట్లాడుతూ జొనా థన్ ట్రాట్.. కోహ్లి గురించి ఆక్తికర వ్యాఖ్యలు చేశారు. అతను సెయింట్ జాన్స్ వుడ్‌లో లేదా దాని సమీపంలోనే కదా ఉండేది? అతడిని తిరిగి వచ్చే లా ఒప్పిం చలేమా?” అని ఆయన అన్నాడు. వాయవ్య లండ న్‌లో ఉండే సెయింట్ జాన్స్ వుడ్, విలాసవంతమైన ఇళ్లకు ప్రసిద్ధి చెందిన నివాస ప్రాంతం. గతంలో కోహ్లి నాటింగ్ హిల్ ప్రాంతంలో నివ సిస్తున్నట్టు వార్తలు వచ్చినా ట్రాట్ వ్యాఖ్యలతో ఆయన ప్రస్తుత నివాసంపై కొత్త చర్చ మొదలైంది. కోహ్లి స్పందనలు లండన్ నుంచేనా? ఇటీవల కోహ్లి ఇంగ్లండ్‌పై అద్భుత ప్రదర్శన చేసిన యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. ఒకే టెస్టులో డబుల్ సెంచరీ, సెంచరీ సాధించి సునీల్ గవా స్కర్ సరసన నిలిచిన గిల్‌ను “స్టార్ బాయ్” అని అభివర్ణించాడు. చరిత్రను తిరగరాస్తున్నావు. నువ్వు వీటన్నింటికీ అని అభివర్ణించాడు. చరిత్రను తిరగరాస్తున్నావు. నువ్వు వీటన్నింటికి అర్హుడివి” అంటూ గిల్‌ను అభినందించాడు. ఈ వ్యాఖ్యలు లండన్ నుంచే వచ్చినట్టు భావిస్తున్నారు, ఎందుకంటే అతను అక్కడే ఉన్నాడనే సమాచారం తిరుగుతోంది. కోహ్లి రిటైర్మెంట్ అనంతర జీవితం 2024లో టెస్ట్ క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన విరాట్ కోహ్లి , తన కుటుంబంతో సమయం గడుపుతూ, పర్సనల్ లైఫ్‌ను ప్రాధాన్యతగా తీసుకుంటున్నారు. భార్య అనుష్క శర్మతో కలిసి విదేశాల్లో స్థిరపడాలనే నిర్ణయాన్ని కోహ్లి తీసుకున్నట్టు క్రికెట్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. విరాట్ 18 అని ఎందుకు పిలుస్తారు? అతని తండ్రి డిసెంబర్ 18, 2006న మరణించారు. నా జీవితంలో అత్యంత ముఖ్యమైన తేదీలలో రెండు 18 సంవత్సరాలు,” అని అతను చెప్పాడు. ఈ సంఖ్యతో విశ్వ సంబంధం ఉండాలి,” అని అతను చెప్పాడు. విరాట్ ఆర్సిబిలో ఎన్ని సంవత్సరాలు? విరాట్ కోహ్లి తన 18 సంవత్సరాల సీనియర్ క్రికెట్ కెరీర్‌ను రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు అందించాడు మరియు ఆ జట్టుకు తొలిసారి కెప్టెన్ అయిన రజత్ పాటిదార్, దేశంలోని గొప్ప క్రికెట్ దిగ్గజాలలో ఒకరైన ఇండియన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు.



## ఓటీటీలోకి భైరవం.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?

**విజయ్ కనకమేడల దర్శకత్వం** వహించిన ఈ చిత్రం తమిళంలో బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన గరుడన్ సినిమాకు రీమేక్‌గా తెరకెక్కింది. మే 30న థియే టర్లలో విడుదలైన ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ ల నటనకు ప్రేక్షకులు ఫిదా అయ్యారు. అదితి శంకర్, దివ్యా పిళ్లై, ఆనంది కథానాయికలుగా నటించి తమ పాత్రలకు వన్నె తెచ్చారు. ఈ సినిమా కథాంశం వెయ్యి కోట్ల విలువైన వారాహి అమ్మవారి ఆలయ భూముల చుట్టూ తిరుగుతుంది. ఈ భూములపై ఒక రాజకీయ నాయకుడు కన్నువేయగా, వాటిని కాపాడేందుకు ధర్మకర్త అయిన ముగ్గురు హీరోలు ఏ విధంగా ప్రయత్నిస్తారు? ఈ ముగ్గురు హీరోల పాత్రలు చివరికి ఎలా ముగుస్తాయి? ఈ క్రమంలో ఎవరెవరు ఏ దారిని ఎంచుకుంటారు? అన్నది సినిమాకు ప్రధాన ఆకర్షణ. ఈ ఆసక్తికరమైన కథనం ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠగా చూసేలా చేస్తుంది. హరి కె వేదాంతం సినిమాటోగ్రఫీ, శ్రీ చరణ్ పాకాల సంగీతం, చోటా కె.ప్రసాద్ ఎడిటింగ్ ఈ సినిమాకు ప్రధాన బలాలు. ఓటీటీ విడుదల: జీ5లో భైరవం థియేటర్లలో మంచి ఆదరణ పొందిన భైరవం చిత్రం ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉంది. జూలై 18న ఈ చిత్రం జీ5 లో స్ట్రీమింగ్ కానుంది. తెలుగు, హిందీ భాషల్లో ఈ సినిమా జీ5లో అందుబాటులో ఉంటుంది. భారతదేశపు ప్రముఖ స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ అయిన జీ5, తన వీక్షకులకు ఎప్పుడూ అద్భుత మైన వినోదాన్ని అందించడంలో ముందుంటుంది. తెలుగులో అనేక విజయవంతమైన ఒరిజినల్ షోలు, చిత్రాలతో ఆకట్టుకునే జీ5, ఇప్పుడు భైరవం సినిమాతో ప్రేక్షకులను మరింతగా అలరించనుంది.

# కవిత్వాలు తుఫాను


## పర్యావరణానికి ప్రమాదం..

సృష్టిలో కోట్లాది జీవరాశులు పిదప
నీవు అవతరించావు.
సమస్త జీవకోటి సమానం అనే
ప్రకృతి మాత ఆశయానికి తూట్లు పొడిచావు.
ప్రకృతి అంతా నీ జాగీరు అనుకుని
సహజ వనరులను పీల్చి పిప్పి చేసావు..
భావితరం వేరొకటి ఉంటుందని స్పృహ
లేకున్నావు.
వనరులన్నీ దోరి భావితరానికి ఖాళీ పాత్ర
ఇవ్వబోతున్నావు.
ఏ పాపం. ఎరుగని మూగ జీవాలను
నీ స్వార్థంతో అంతరింపచేస్తున్నావు.
జీవ వైవిధ్యంతో అసమతౌల్యం
నీ ఉనికికి మున్నని గ్రహించకున్నావు.
హరిత విప్లవం పేరిట అధిక దిగుబడి
సాధించావు
భుక్తిని ఇచ్చే పురమిహజత్వాన్ని చిదిమేశాలు.
పవిత్ర జీవ నదులను అభివృద్ధి పేరిట
కాలుష్య కాసారంగా మార్చావు.
నీ మనుగడకు ఊపిరినిచ్చే
వన దేవతలను కూకటి వేళ్లతో
పెకలిస్తున్నావు.
సౌకర్యవంత జీవనం నీ పేడుతో కర్బన
ఉద్గారాలు వెదజల్లుతున్నావు.
ప్రమాద ఘంటికలు మోగిస్తున్నావు.
ఇవన్నీ నీ ఉనికికే ప్రమాదం అని
గుర్తించలేకున్నావు పర్యావరణాన్ని
పర్యాహరణం చేస్తున్నావు..
భావితరాలకు శోకం మిగులుస్తున్నావు.
నువ్వు సృష్టించిన ఈ వివత్తుకు నువ్వే
సమిదవు
కాబోతున్నావని తెలుసుకోలేకున్నావు..



నీకే కాదోయ్ ఓ మేఘమాఖి
తుఫానులు సృష్టించడం
వాయుగుండాలను పుట్టించడం
తీరాలను దాటించడం జనాలను
అటూ ఇటూ తుపాను
పరుగెత్తించడం మనులమైన మాకూ
చేతనవ్వు నీలా విధ్వంసం దేయం,
కానీ మేం తీరాలను దాటిస్తే
తట్టుకోలేనివారు వాంతులు భరించే
ముక్కు భలులు మూసుకుంటారు.
పిరికివారు పారిపోతారు. తల తిరిగి
కొందదు పడిపోతారు. చేసేది లేక
ఇంటివారు.
హం. అంటు అదోలా చూస్తారు.

ఉపశమన నిమిత్తం శనగపిండి
వంటకాలు కొన్నాళ్లు. శనగ
దినుసుల వంటలు ఇంకొన్నాళ్లు మళ్లీ
బంగాళాఖాతంలో వాయుగుండమని
హెచ్చరికలు.. టి.వి. ఛానళ్లు, మేం
ముందు చెప్పాలి.. మేం ముందు
చెప్పాం అని డిబేటింగ్ పెట్టగానే
మనవాళ్లు మనవైపు అదోలా
చూస్తారు.. మన శక్తి సామర్థ్యాలు
తెలుసుకుని భయపడి ఉప్పెనలు
మరో రాష్ట్రం వైపు తీరం
మార్చుకుంటాయని తెలిసి
హ్వా..! మనమూ సముద్రనికేమి
తీసిపోం



# ఐపీఎల్ బ్రాండ్ విలువలో ఆర్సీబీకి అగ్రస్థానం

**ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)** తన అభివృద్ధి పరంపరను కొనసాగిస్తూ ప్రపంచవ్యాప్తంగా అత్యంత లాభదాయకమైన క్రీడా లీగులలో ఒకటిగా నిలిచింది. ఇటీవల ముగిసిన 2025 సీజన్ ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు గొప్ప ఘనతను సాధించింది. ఒకవైపు టైటిల్‌ను గెలుచుకుంటూ ఫ్యాన్స్ ఆశలను నెరవేర్చగా, మరోవైపు అత్యంత విలువైన బ్రాండ్‌గా నిలిచింది. ఇది కేవలం క్రీడా విజయం మాత్రమే కాకుండా, మార్కెట్ పరంగా ఒక నూతన అధ్యాయానికి నాంది కావడం విశేషం. ఆర్సీబీ బ్రాండ్ విలువలో గణనీయ వృద్ధి ప్రఖ్యాత అంతర్జాతీయ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ హౌలిహన్ లోకీ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం, ఆర్సీబీ బ్రాండ్ విలువ గత ఏడాదితో పోలిస్తే 227 మిలియన్ డాలర్ల నుంచి 269 మిలియన్ డాలర్లకు పెరిగింది. ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ 242 మిలియన్ డాలర్ల విలువతో రెండో స్థానంలో ఉంటే, చెన్నై సూపర్ కింగ్స్ 235 మిలియన్ డాలర్ల విలువతో మూడో స్థానానికి పరిమితమైంది. అయితే, బ్రాండ్ విలువలో వార్షికంగా అత్యధిక వృద్ధిని పంజాబ్ కింగ్స్ (39.6 ) నమోదు చేసింది. లీగ్ స్థాయిలో ఐపీఎల్ వ్యాపార విస్తరణ 2024తో పోలిస్తే ఐపీఎల్ 12.9 శాతం వృద్ధితో 18.5 బిలియన్ డాలర్లకు (సుమారు రూ. 1.54 లక్షల కోట్లు) చేరింది. అలాగే, ఐపీఎల్ బ్రాండ్ విలువకూడా 13.8 శాతం పెరిగి 3.9 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఆదాయ వర్షం బీసీసీఐ టాటా గ్రూప్‌తో టైటిల్ స్పాన్సర్‌షిప్‌ను 2028 వరకు పొడిగించడం ద్వారా బీసీసీఐకి సుమారు రూ. 2,500 కోట్లు అందనుంది. మై11సర్కిల్, ఏంజెల్ వన్ వంటి నాలుగు అసోసియేట్ స్పాన్సర్‌షిప్‌ల ద్వారా మరో రూ. 1,485 కోట్లు సమకూరాయి. ఇది గత సైకిల్ కంటే 25 శాతం అధికం. వీక్ష ణలోనూ ఐపీఎల్ కొత్త రికార్డులు సృష్టించింది. దృశ్య ప్రవాహంలోనూ తిరుగులేదు 2025 ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్‌ను జియో హాట్‌స్టార్‌లో 67.8 కోట్ల మందికి పైగా వీక్షించారు. హౌలిహన్ లోకీ డైరెక్టర్ హర్ష్ తాలికోటి మాట్లాడుతూ ఐపీఎల్ క్రీడా వ్యాపారంలో మీడియా హక్కులు, బ్రాండ్ భాగస్వామ్యాలు రికార్డు స్థాయికి చేరాయి అని హౌలిహన్ లోకీ డైరెక్టర్ హర్ష్ తాలికోటి తెలిపారు. 2025 ఐపీఎల్ టాప్? జూన్ 3న 2025 ఫైనల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూ రు పంజాబ్ కింగ్స్‌ను ఓడించి తమ తొలి టైటి ల్‌ను గెలుచుకోవడంతో ముగిసింది ఆర్సిబిలో ఎ వరు బెస్ట్? 2025లో విరాట్ కోహ్లి తరఫున అత్యుత్తమ ప్రదర్శనకారుడిగా నిలిచాడు, 11 ఇన్నింగ్స్‌లలో 63.12 సగటు మరియు 159.20 స్ట్రైక్ రేట్‌తో 505 పరుగులతో చార్ట్‌లలో అగ్రస్థానంలో ఉన్నాడు

